


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 13-03-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 179 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# రైతన్న, నేతన్నలకు చేయూత



- బంగారు తెలంగాణ సాధన దిశగా అడుగులు
- పరిశ్రమలకు పవర్ హాలిడే ఎత్తివేశాం
- బడ్జెట్ సమావేశాల ప్రారంభం ప్రసంగంలో గవర్నర్ నరసింహన్

హైదరాబాద్: బంగారు తెలంగాణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని గవర్నర్ నరసింహన్ అన్నారు. తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులకు గోదావరి, కృష్ణా జలాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. శాసనసభ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అధిక జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని.. అందువల్లే ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23లక్షల పంపు సెట్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్ల వెల్లడించారు. నేతన్నకు చేయూత పథకం ద్వారా చేనేతలకు ఆసరాగా నిలుస్తోందన్నారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని అన్నారు.

ప్రభుత్వం రవాణా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని గవర్నర్ తెలిపారు. గతేడాది హైదరాబాద్ మెట్రోరైల్ ప్రారంభమైందని.. పీపీపీ పద్ధతిలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మొదటి దశలో భాగంలో 30 కిలో మీటర్ల మార్గం ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. జాతీయ రహదారులను జిల్లా, మండల రహదారుతో అనుసంధానం చేస్తున్నట్లు వెల్లడించారు. వరంగల్‌లో ఏర్పాటు కాబోతున్న మెగా టెక్స్ టైల్ పార్కులో పరిశ్రమల తరువాయి 2లో

# ఎయిర్‌పోర్టులోనే కూలిన విమానం

- రన్‌వేపై దిగుతుండగా చెలరేగిన మంటలు
- ప్రమాద సంఘటనలోనే పలువురి మృతి
- ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న నేపాల్ ఆర్మీ సిబ్బంది
- కొనసాగుతున్న సహాయక చర్యలు

కాఠ్‌మాండూ: నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బంగ్లాదేశ్ తరువాయి 2లో



విభజన చేశారు కాబట్టి రాష్ట్రాన్ని

# ఆదుకోవాల్సిందే

- ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో భాగం కాదా?
- ఇచ్చిన హామీలు తప్ప కానీ కొత్తవేమీ కోరలేదే
- కియా మోటార్స్ ఏర్పాటుకు మా కృషి ప్రధానం
- రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేసేదిలేదు
- ప్రత్యేక హోదాపై వైకాపాది ద్వంద్వ వైఖరి
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు
- శాసనమండలిలో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి: పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలోనూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సోమవారం చంద్రబాబు మాట్లాడారు. విభజన చట్టంలో ఉన్న వాటినే అమలు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామే తప్ప వ్యక్తిగతంగా ఏమీ కోరడం లేదన్నారు.

విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవాల్సిన కేంద్రం.. మాటలు చెప్పి తప్పించుకుంటోంది. పోలీసు అకాడమీ, సీసీఎంబీ వంటి సంస్థలు రాష్ట్రానికి ఎందుకు ఇవ్వరు?. ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో భాగం కాదా?. విభజన బలవంతంగా చేశాక రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉంది. విభజన హామీల్లో కీలకమైన విశాఖ రైల్వే జోన్, కడపలో ఉక్కు కర్మాగారం హామీలను కేంద్రం పట్టించుకోవడం లేదు. అమరావతి, విశాఖ నగరాల్లో మెట్రో ప్రాజెక్టులకు మోకాలడ్డుతున్నారు. ఏపీకి పారిశ్రామిక రాయితీలు ఎందుకివ్వరో కేంద్రం చెప్పాల్సిన అవసరం ఉంది. పోలవరం ప్రాజెక్టు వ్యయంపై అన్ని యూసీలు సక్రమంగానే పంపాం. రాజధాని నిధులకు సంబంధించి అన్ని యూసీలు నీతిఆయోగ్‌కు పంపాం. మేం పంపిన అన్ని యూసీలను నీతిఆయోగ్ కూడా ధ్రువీకరించింది. మేం ఎన్నో దేశాలు తిరిగి రాబట్టిన పెట్టుబడులు కేంద్రం తరువాయి 2లో

## కేంద్రం నుంచి రావాల్సినవి ఇవే..

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు, సంస్థలు ఇతరత్రాపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో ఏకరువు పెట్టారు. రాష్ట్ర ఆర్థిక లోటుపై ఆయన స్పందిస్తూ కొంతమంది కావాలనే దాన్ని వివాదం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి రూ.16,700కోట్ల లోటుంటే రూ.4వేల కోట్లే ఇచ్చారని ఆయన అన్నారు. కేంద్రం ఇవ్వాల్సిన పెన్షన్లు కూడా రాష్ట్రానికి సరిగా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి రావాల్సిన వాటిపై అసెంబ్లీ స్పష్టం చేశారు.

విశాఖ రైల్వేజోన్ ఎందుకు ఇవ్వడం లేదు? రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఊసే లేదు. రూ.40 వేల కోట్ల భూములను రైతులు రాజధానికి ఇచ్చారు. రాజధానికి రూ.1500 కోట్లు ఎలా సరిపోతాయి? ఏపీకి రాజధాని నగరం తరువాయి 2లో

# అమరావతిలో పవన్‌కల్యాణ్ నివాసం

## సొంతింటి నిర్మాణానికి భూమిపూజ



అమరావతి: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రాజధాని అమరావతిలో నివాసమేర్పరుచుకున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజా సమీపంలో సొంత ఇంటి నిర్మాణానికి సోమవారం ఉదయం ఆయన భూమిపూజ చేశారు. మురగన్ హోటల్ రోడ్డులోని సాహితీ వెంచర్‌లో ఈ ఇంటి నిర్మాణం చేపట్టనున్నారు. దీని కోసం కుటుంబ సమేతంగా ఆదివారం రాత్రి విజయవాడకు చేరుకుని తరువాయి 2లో

# హెడ్‌సెట్ విసిరిన కోమటిరెడ్డి

## చైర్మన్‌కు గాయం



హైదరాబాద్ : బడ్జెట్ సమావేశాల తొలిరోజు తెలంగాణ అసెంబ్లీలో తీవ్ర ఘటనలు చోటుచేసుకున్నాయి. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే క్రమంలో విపక్ష కాంగ్రెస్ సభ్యుల్లో కొందరు దురుసుగా ప్రవర్తించినట్లు తెలిసింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన హెడ్‌సెట్‌ను విసిరికొట్టినట్లు సమాచారం. అదేసమయంలో మండలి చైర్మన్ స్వామిగౌడ్ కంటికి స్వల్ప గాయమైందని, వెంటనే ఆయనను సరోజనినీ దేవి కంటి ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించినట్లు వార్తలు వెలువడ్డాయి. కోమటిరెడ్డి హెడ్ సెట్ విసిరేసిన దృశ్యాలు అసెంబ్లీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

**నన్ను కూడా కొట్టారు**

సభలోపల చోటుచేసుకున్న పరిణామాలను తరువాయి 2లో



# ప్రముఖ తెలుగు సినీ నటులు వంకాయల ఇక లేరు



వార్త 7లో..




# రాజన్న రాజ్యాన్ని తిరిగి తెస్తాం



## ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం

ఒంగోలు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎనిమిదవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాలుపంచుకున్నారు. పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ప్రకాశం జిల్లాలోని ఈపురుపాలెంలో కేక్ కట్ చేసి.. పార్టీ శ్రేణులతో కలిసి ఆవిర్భావ దినోత్స వేడుకల్లో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పదవిలో ఉండిన వైఎస్ రాజశేఖర రెడ్డి హఠాన్మరణానంతరం జగన్ కాంగ్రెస్ పార్టీని వీడారు. ఓదార్పు యాత్రను చేయడానికి కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ అనుమతిని ఇవ్వలేదని జగన్ కాంగ్రెస్‌ను వీడారు. జగన్ ఎంపీ పదవికి, ఆయన తల్లి విజయమ్మ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, మళ్లీ పోటీ చేశారు. జగన్, విజయమ్మలు రికార్డు స్థాయి మెజారిటీలతో విజయం సాధించారు. పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జగన్ వెంట నిలిచారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పరిణామాల మధ్యన 18 స్థానాలకు ఉప ఎన్నికలు వచ్చాయి. వాటిల్లో వైకాపా మెజారిటీ సీట్లను భారీ మెజారిటీలతో సొంతం చేసుకుంది.

2014 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని లక్ష్యం తరువాయి 2లో



# ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం



గాజువాక: నియోజకవర్గంలోని వైకాపా శ్రేణుల ఆద్వర్యంలో 8వ వైకాపా ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డా. వైయస్ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుతుల అర్పించారు. వైకాపా పతాకాన్ని ఆవిష్కరించి, మిఠాయిలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రానున్నది వైకాపా రోజులని అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలపై రాష్ట్ర ప్రతిపక్షనేత, వైకాపా అధ్యక్షులు వైయస్‌జగన్ అలుపురెగని పోరాటం చేస్తున్నారని అన్నారు. వైకాపా అధికారం లోనికి వస్తే నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజానారామారావు, కటికల కల్పన, కరణం నర్శింగరావు, ఎస్.అప్పలనాయుడు, కరణం చిన్న, సి.హెచ్.కమల్, సిరసపల్లి అచ్చులు నాయుడు, ఎస్.కృష్ణవేణి, వరలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యార్థుల వీడ్కోలు సభ




అమలాపురం రూరల్ : బిఎన్.శెట్టి అండ్ బివి.రెడ్డి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల పేరూరులో సోమవారం ప్రధానోపాధ్యాయులు మట్టపర్తి పురుషోత్తమరాజు అధ్యక్షతన జరిగిన ఫేర్‌వల్ ఫంక్షన్(వీడ్కోలు సభ)కు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి, సామాజికవేత్త బిఎస్.రాధమ్మ విచ్చేసిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు బహుకరించారు. అలాగే మార్చి 2018 ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలలో 10కి 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తానని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

ఆలమూరు :- మండల పరిధి మడికి శివారు మల్లవానితోట గ్రామంలోని వినాయకుడి గుడి వీధిలో పంపన గోవిందు అనే వ్యక్తి రోడ్డుపై అక్రమంగా మెట్లు నిర్మాణం చేసారని, దీంతో తమ రాకపోకలకు రవాణాకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికార్లు దీనిపై చర్యలు తీసుకుని, ఇబ్బందులు తొలగించాలని సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆ వీధిలోని పలువురు నివాసులు అధికారులకు వినతిపత్రం అందజేసారు. మడికిలో 3 గ్రామాల రైతులకు రవాణాకు ఉపయోగపడే పుంతను గ్రావెల్‌రోడ్డుగా నిర్మించాలని-1, ఆలమూరు మురళీకృష్ణ నగర్ సమీపంలో సత్యలక్ష్మి రైస్‌మిల్లు నుండి వెలువడుతున్న దుమ్ము, దూళి, బూడిదకు తమకు అనారోగ్యాలు ఏర్పడుతున్నాయని, వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాతి బుజ్జి, తహశీల్దార్ కె. పద్మావతి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, మండల ఇంజనీరింగ్ అధికారి బి.రంగనాయుకులు, ఏఓ కె.వి.ఎన్. రమేష్‌కుమార్, స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead

'e' Procurement Tender Notice No.26/2017-18/EE-III(WS)/DB-III, Dt:12-03-2018

| | | |
|---|---|---|
| 01. Number of Works | : 5 Nos | |
| 02. Value of Works (ECV) | : Rs.25.12 Lakhs | |
| 03. Down Loading Starting Date | : 13-03-2018 @ | 2.00 PM |
| 04. Down Loading Ending Date | : 27-03-2018 @ | 3.00 PM |
| 05. Last date of Bid submission | : 27-03-2018 @ | 4.00 PM |
| 06. Date of Opening of Tender | : 27-03-2018 @ | 4.01 PM |

Note:For any other details required in respect of above tender notice, please contact EE-III(WS) before applying for tender schedules and visit vsp @ www.apeprocurement.gov.in.

EE-III(WS)

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విశాఖ

ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి

# మంచినీటి సమస్యను పరిష్కరించాలి



అచ్యుతాపురం: మండలంలోని భోగాపురం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సోమవారం వైయస్ఆర్‌సిపి నాయకులు లాలం పైడికొండ గ్రామస్తులతో కలిసి ఎంపీడీవో బలరాముడుకు వినతిపత్రం అందజేశారు,

# భవన నిర్మాణరంగ కార్మిక సంక్షేమానికి జిల్లాలోపెద్ద పీఠ

అమలాపురం : భవన నిర్మాణరంగ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భవన,ఇతర నిర్మాణరంగ కార్మిక సంక్షేమ బోర్డు సభ్యులు గళ్లా రాము అన్నారు.సోమవారం భవన నిర్మాణరంగ 28 కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశం స్థానిక న్యాక్ కార్యాలయంటో జరిగింది.ఈసమావేశానికి ముఖ్యఅతిధిగా రాము హాజరై ప్రసంగించారు.సమావేశంలో భవననిర్మాణ రంగ కార్మిక ప్రతినిధులు హాజరై ధరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాల మొత్తలు నెలలు గడుస్తున్న రావడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు.దినికి సమాధానంగా రాము మాట్లాడుతూ ఫిబ్రవరి 28వతేదినాటికి జిల్లాలో 12169 మంది కార్మికులకు 27కోట్ల 25లక్షల 93వేలు..వివిధ సంక్షేమ పథకాలకు ఖర్చుచేయదం జరిగిందని అదేవిధంగా కార్మికుల పనిలో నైపున్యం పెంచుకోవాడానికి శిక్షణ నిమిత్తం 11,493 మందికి నాలుడుకోట్ల 3లక్షల 75వేల825 రూపాయిలు ఖర్చు చేయడం జరిగిందన్నారు.మార్చినెలలో 287 మందికి 69లక్షల 32వేల500 రూపాయిలు వివిధ పథకాల క్రింద లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు ఆన్‌లైన్ ద్వారా అందచేయడం జరిగిందన్నారు.భవన నిర్మాణ రంగ కార్మిక సంఘాలు ఏర్పాటు జరిగి 40సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా అమలాపురంలో వచ్చేఅగస్టు11న కార్మిక సదస్సు నిర్వహించడానికి,సదస్సులో రాష్ట్రమంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిదులు ఆహ్వానించడానికి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.సభకు న్యాక్ ఉపాధ్యయుడు కె.వి.కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈసభలో కార్మిక సంఘాల ప్రతినిధులు నూకల నాగేశ్వరరావు,దంగేటి శ్రీనివాసరావు,బోమ్మిడి బాలయోగి, లంకలపల్లి వెంకట శ్రీనివాసరావు,నెల్లి నాగేశ్వరరావు, నందపునీడి గురురామప్రసాద్,పట్టా వెంకలేశ్వరరావు,రాయుడు మురళీమోహన్ ప్రభాకరరావు,దోనిపాటి ఉమామహేశ్వరరావు,నేదునూరి వివేకనందస్వామి,రాయుడు సత్యనారాయణ,వీరవిల్లి వీరయ్య, దోమ్మేటి హనుమంతరావు,మల్లాడి ఉదయభాస్కరరావు, కుడుపూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో రూ. 3లక్షలు ఆస్థి నష్టం - 3 కుటుంబాలు నిరాశ్రయులు

ఆలమూరు :- మండల పరిధి మూలస్థాన అగ్రహారంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో రెండు తాటాకిళ్లు, ఒక బార్బర్ షాపు దగ్గమై రూ. 3లక్షలు ఆస్తి నష్టం సంభవించగా 3 కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. వివరాలు ఇలా వున్నాయి. మూలస్థాన అగ్రహారం కాలిబాట వంతెన సమీపంలో సోమవారం తెల్లవారు జామున 2 గంటలు సమయంలో జరిగిన అగ్నిప్రమాదంలో గుండుబోగుల సూర్యకాంతం, గుండుబోగుల లక్ష్మిలకు చెందిన ఒక తాటాకిల్లు, సత్తి రమణమ్మకు చెందిన ఒక తాటాకిల్లు, కంతేటి శ్రీనివాసుకు చెందిన బార్బర్ షాపు పూర్తిగా కాలి బూడిదై నిరాశ్రయులవ్వగా ప్రాణ నష్టం ఏమీ జరుగలేదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఈ ప్రమాదం సంభవించి వుండవచ్చునని స్థానికులు తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనే తహశీల్దార్ కె.పద్మావతి, ఆర్ఐ ఎమ్.జానకిరాఘవ, విఆర్వో బాపనయ్యతో కలసి ప్రమాద స్థలానికి వెళ్లి పరిశీలించి, బాధిత కుటుంబాలకు ముగ్గురికి ఒక్కొక్కరికి 10కేజీలు బియ్యం అందజేసారు.

# సమాజాభివృద్ధిలో జర్నలిస్టులది కీలక పాత్ర



కాకినాడ : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పదేళ్ళ పండుగలో సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్తిపాడు మండలంలో 1992నుండి నేటి వరకూ ప్రజలకు అధికారులకు వారధిగా పనిచేస్తూ సమాజాభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఆంధ్రజ్యోతి విలేకరి బాబూరావును అమలాపురం పార్లమెంటు సభ్యులు పండుల రవీంద్ర బాబు చేతుల మీదుగా దుశ్శాలువాకప్పి, జ్ఞాపికను అంద జేసి ఘనంగా సన్మానించారు.

# చంద్రన్న బీమా అందజేత

పరవాడ:-పరవాడమండలము నాయుడుపాలెం పంచాయితీ పాతరాజాన పాలెంగ్రామంలోరెడ్డిఅప్పలనాయుడు అదివారము మృతి చెందారు. వారిభార్యరెడ్డిసన్యాసమ్మకు ప్రభుత్వ ఎన్టీఆర్ చంద్రన్న బీమా పథకం కింద తక్షణ సాయం రూ.5వేలు సోమవారము జన్మభూమికమిటిసభ్యులుకూండ్రపు శ్రీరామూర్తి చేతులుమీదగా అందజేసారు . మిగతా రూలక్షతోంభై ఐదువేలు కార్యమురోజుకి అందేలా కృషిచేస్తామనిఅన్నారు. అనంతరము ఆయన మాట్లాడుతూ చంద్రన్న బీమా -పేద ప్రజల పాలిట దీమా అని అన్నారు.కావున ప్రజలందరు చంద్రన్న బీమా పథకం లో చేరాలన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామపెద్దలు, భీమా మిత్రఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం వర్చుస్సు- 2కె 18




భీమునిపట్నం భీమిలి మండలం దాకమర్రి వైజాగ్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ లో జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం వర్చుస్సు- 2కె 18 జరిగింది కళాశాల చైర్మన్ గేదెల శివ శంకరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యకమానికి ముఖ్యఅతిదిగా ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయం ఉపకులపతి ఎం.ముత్యాలనాయిడు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటి ప్రపంచంలో విద్యార్దులు నెగ్గకు రావాలంటే చురుకుగా వుండాలని అన్నారు .నిత్య జీవితంలో ఎదుర్కొనే ప్రతీ సంఘటనలను పోసిటివ్ దృక్పధం తో స్పందించాలని అన్నారు.కళాశాల చైర్మన్ గేదెల శివ శంకరరావు మాట్లాడుతూ పదేళ్ళ క్రితం గ్రామీణ విద్యార్ధులకు గ్రామీణ వాతావరణంలో ఉన్నత విద్యను అందిచాలని తపన తో ప్రారంభించిన ఈ సంస్థ ఇప్పటికి సత్ఫలితాలు సాధించినందుకు గర్వంగా ఉన్నాదని ఆయన అన్నారు.అధ్యాపక బృదం కృషితో పాటు విద్యార్దుల పట్టుదల తో విశాఖ లోఇప్పుడు తమ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని ఆయన తెలిపారు .ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్దులకు బహుమతులు అందజేశారు.

మొదటి పేజీ తరువాయి

## కేంద్రం నుంచి రావాల్సినవి ఇవే?

అవసరం లేదా? సహాయం చేయకపోగా విమర్శించడం, వెక్కించడం సబబా? హైదరాబాద్‌లో ఎన్నో పరిశోధనా సంస్థలు ఉన్నాయి. ఏపీకి ఉదారంగా కేంద్ర సంస్థలు ఎందుకివ్వరు? ఏపీ భారతదేశంలో భాగం కాదా? 11 జాతీయ విద్యాసంస్థలకు నాలుగేళ్లలో రూ.400కోట్లే ఇచ్చారు.

ఐదేళ్లయినా ఒక్కదానికీ సొంత భవనం లేదు. ప్రైవేటు వ్యక్తులకు భూములిస్తే ఆరునెలల్లో పనులు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వానికి భూములిస్తే ఇంతవరకు ప్రారంభం కాలేదు. చట్టంలో ఉన్నా అసెంబ్లీ సీట్లు పెంచడంలేదు, వాటితో నాకు పనిలేదు. కృష్ణపట్నం పోర్టు వల్ల వచ్చే ఆదాయం ఇంకా తెలంగాణకే పోతోంది. విజయవాడ, విశాఖ మెట్రో రైలు సాధ్యం కాదన్నారు. రాజధాని నిధులపై యూసీలు పంపాం, నీతి అయోగ్ ధ్రువీకరించింది. కియా మోటార్స్ కోసం ఎంతో కష్టపడ్డాం, ఎన్నో రాయితీలిచ్చాం అని చంద్రబాబు చెప్పారు.

## విభజన చేశారు కాబట్టి రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిందే

వల్లే వచ్చాయని కొందరు చెబుతున్నారు. అనంతపురం జిల్లాలో కియా కార్ల కంపెనీ కేంద్రం సాయం వల్లే వచ్చిందని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఏపీ శాసనసభ స్థానాలు పెంచుతామన్నారు. ఆ హామీ పట్టించుకోవడం లేదు. దాన్ని గట్టిగా అడిగితే నాపై బురద జల్లుతున్నారు అని చంద్రబాబు అన్నారు.

ప్రత్యేక హోదాకు అన్ని పార్టీలు మద్దతు తెలుపుతున్నాయి. ఈ అంశంలో వైకాపా ద్వంద వైఖరి ప్రదర్శిస్తోంది. ప్రత్యేక హోదా కోరుతూనే.. అది మోదీ వల్లే సాధ్యమవుతుందని వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి అంటున్నారు. మోదీపై విశ్వాసం ఉందని చెబుతూనే ఆ పార్టీ కేంద్రం అవిశ్వాసం పెడతామంటోంది. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి?. చాలా అంశాల్లో కేంద్రం సహకరించకపోయినా, భారమైనా సరే రాష్ట్రం ప్రభుత్వం వెనకడుగు వేయలేదు. ఆర్‌బీఐ ఒప్పుకోకపోయినా రైతు రుణమాఫీ చేశాం అని చంద్రబాబు పేర్కొన్నారు.

## రైతన్న, నేతన్నలకు చేయూత

ఏర్పాటుకు ప్రభుత్వం 23 సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటయ్యాక విద్యుదుత్పత్తిలో గణనీయమైన ప్రగతి సాధించిందని.. పరిశ్రమలకు పవర్ హాలిడేలను ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు.

## రాజన్న రాజ్యాన్ని తిరిగి తెస్తాం

చేసుకుని బరిలోకి దిగిన వైకాపా అనుకున్నది సాధించుకోలేకపోయింది. ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ప్రజాసంకల్ప పాదయాత్రలో ఉన్నారు. వచ్చే ఎన్నికలతో అధికారాన్ని సాధిస్తామనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారాయన.

ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్ మాట్లాడుతూ సరిగ్గా 8 ఏళ్ల క్రితం ఇదే రోజు విలువలతో కూడిన రాజకీయాలను అందించేందుకు.. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పురుడుపోసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కుల సాధన కోసం అండగా నిలుస్తూ పోరాడుతూనే రాజన్న రాజ్యాన్ని తిరిగి తెస్తాం అని ఆయన ట్వీట్ చేశారు.

## ఎయిర్‌పోర్టులోనే కూలిన విమానం

నుంచి 78 మంది ప్రయాణీకులతో వస్తోన్న యూఎస్ బంగ్లాకు చెందిన విమానం కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలోనే కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో పలువురు మృతిచెందినట్లు తెలుస్తోంది. విమానం ల్యాండ్ అవుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.

విమానం రన్‌వేపై దిగుతున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని, దీంతో విమానం కుప్పకూలిపోయిందని స్థానిక మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. ఢాకా నుంచి బయలుదేరిన ఆ విమానం స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.20 గంటలకు ల్యాండ్ అవ్వాల్సి ఉంది. సమాచారం అందుకున్న నేపాల్ ఆర్మీ సిబ్బంది ఎయిర్‌పోర్టుకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 17 మందిని రక్షించినట్లు తెలుస్తోంది. ప్రమాదం నేపథ్యంలో ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. విమానాశ్రయాన్ని మూసేశారు.

## అమరావతిలో పవన్‌కల్యాణ్ నివాసం

ఓ ప్రైవేటు హోటల్‌లో పవన్ బస చేశారు. అత్యంత సన్నిహితులు, పార్టీ ముఖ్య నాయకులకు మాత్రమే ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందింది. భవిష్యత్తులో దీన్ని పార్టీ కార్యాలయంగానూ వినియోగించుకునే అవకాశముందని పార్టీ వర్గాల సమాచారం. ఈ కార్యక్రమం అనంతరం నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న మైదానంలో ఈ నెల 14న నిర్వహించనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ మహాసభ ఏర్పాట్లపై పార్టీ ముఖ్యులతో సమీక్షించనున్నట్లు తెలిసింది.

మన మహనీయులు స్ఫూర్తి ప్రదాతలు..

మరోవైపు ఆవిర్భావ దినోత్సవ మహాసభను పురస్కరించుకుని మన మహనీయులు స్ఫూర్తి ప్రదాతలు... అందుకోండి మా ప్రణామాలు అంటూ రూపొందించిన వీడియోను జనసేన విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన 49 మంది మహనీయుల చిత్రాలను ఈ వీడియోలో పొందుపరిచారు. ఇందులో గౌతు లచ్చన్న, గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు, ఆదిభట్ల నారాయణదాసు, ద్వారం వెంకటస్వామినాయుడు, అల్లూరి సీతారామరాజు, శ్రీశ్రీ, సర్ ఆర్థర్ కాటన్, డొక్కా సీతమ్మ, డా.యల్లప్రగడ సుబ్బారావు, భోగరాజు పట్టాభిసీతారామయ్య, పింగళి వెంకయ్య, విశ్వనాథ సత్యనారాయణ, రఘుపతి వెంకటరత్నంనాయుడు, గుర్రం జాషువ, ఎన్‌జీరంగా, పుచ్చలపల్లి సుందరయ్య, బెజవాడ గోపాలరెడ్డి, తరిమెల నాగిరెడ్డి, శంకరంబాడి సుందరాచారి, జిడ్డు కృష్ణమూర్తి, సీపీ బ్రౌన్, దామోదరం సంజీవయ్య, టంగుటూరి ప్రకాశం, పొట్టి శ్రీరాములు, బూర్గుల రామకృష్ణారావు, సరోజినీ నాయుడు, స్వామి రామానంద తీర్థ, కొమరం భీం, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణరావు, పి.వి.నరసింహరావు, సుద్దాల హనుమంతు తదితర ప్రముఖుల చిత్రాలు ఉన్నాయి.

## హెడ్‌సెట్ విసిరిన కోమటిరెడ్డి

కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాకు వివరించారు. గవర్నర్ ప్రసంగంలో రైతు సమస్యల గురించి మాట మాత్రమైనా స్పందించకపోవడంపై తాము ఆందోళన చేశామని, అయితే, కొంత ఆవేశానికి గురైనమాట వాస్తవమేనని ఒప్పుకున్నారు. విపక్ష సభ్యులుగా మా నిరసన తెలియజెప్పడానికి స్పీకర్ పోడియం దగ్గరికి వెళ్లాం. కానీ మార్షల్స్ మాకు అడ్డుతగిలారు. గలాటాలో మార్షల్స్ నన్ను కూడా తన్నారు. నా కాలికి గాయమైంది. ఎక్స్‌రే కూడా తీయించుకున్నాను. అయినా, మమ్మల్ని పోడియం వద్దకు వెళ్లకుండా అడ్డుకునే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారు? పార్లమెంట్‌లో టీఆర్ఎస్ ఎంపీలు ప్రతిరోజూ స్పీకర్ పోడియం దగ్గరికి వెళుతున్నారుకదా, మరి ఇక్కడ మాత్రం నిర్బంధాలు ఎందుకు? అని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్‌పై సీరియస్ యాక్షన్?

గవర్నర్ ప్రసంగానికి అడ్డుతగిలితే తీవ్ర పరిణామాలు తప్పవని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇదివరకే హెచ్చరించారు. అయినాసరే కాంగ్రెస్ ముందు చెప్పినట్లే సభలో ఆందోళన చేసింది. బడ్జెట్ ప్రతులను చించి, గవర్నర్‌పైకి విసిరేసింది. కోమటిరెడ్డి హెడ్‌సెట్ విసరేయడంతో మండలి చైర్మన్‌కు గాయమైంది. జరిగిన వ్యవహారాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నదని, కాంగ్రెస్ సభ్యులపై సీరియస్ యాక్షన్ తీసుకుంటారని వార్తలు వినవస్తున్నాయి. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# ఘనంగా ప్రారంభమయిన రెడ్‌బుల్ క్యాంపస్ క్రికెట్

విశాఖపట్నం : మార్చి 12న రెడ్‌బుల్ క్యాంపస్ క్రికెట్ (2018) సిటీ క్వాలిఫైయింగ్ పోటీలు ఇండోర్, డెహ్రాడూన్, కోచిలలో ఏకకాలంలో ప్రారంభమయ్యాయని నిర్వాహకులు తెలిపారు. విశాఖలో ఈ క్రికెట్ పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీలలో కళాశాల విద్యార్థులు చాలా మంది పాల్గొన్నారన్నారు.

ఈ పోటీలలో విజేతలైన వారు ఏప్రిల్‌లో జరగనున్న జోనల్, రీజనల్ ఫైనల్స్‌కు చేరుకుంటారని నిర్వాహకులు తెలిపారు.

# గీతం అడ్మిషన్ల సమాచారం

సాగర్‌నగర్ : గీతం విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్‌లో 10 బి.టెక్ కోర్సులకు, ఇసిఇ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో 6 సంవత్సరాల డ్యూయల్ డిగ్రీ కోర్సులు (బి.టెక్+ఎమ్.టెక్, ఎమ్ఆర్క్, 17ఎమ్.టెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎమ్.ఫార్మశి కోర్సులకు, ఐదేళ్ల బి.ఆర్క్ కోర్సుకు గ్యాట్-2018 ప్రవేశ పరీక్షను అఖిల భారత స్థాయిలో దేశంలోని 48 పట్టణాలలో ఆన్‌లైన్ విధానంలో పూర్తి చేసిన ధరఖాస్తులను 2018వ సంవత్సరం మార్చి 26వ తేది లోగా అందజేయవలసి ఉంటుందన్నారు. ఏప్రియల్ 5వ తేది నుంచి గీతం వెబ్‌సైట్ ఒఒఒ.స్త్రఙుఎ.వఎబ లో హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఎ లో ఫైనాన్స్, మార్కెటింగ్, హెచ్ఆర్, ఆపరేషన్స్ & సిస్టమ్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌లకు ప్రాక్టీస్ స్కూల్‌గా ఎంబిఎ (హెచ్ఆర్) కోర్సుకు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (మేనేజ్‌మెంట్ అకౌంటింగ్), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిజినెస్ అనలటిక్స్) కోర్సులకు ఐదేళ్ల ఎంబిఎ కోర్సుకు (ఇంటిగ్రేటెడ్), బికామ్ (ఆనర్స్) కోర్సుకు 2018 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల విద్యార్థులు గీతం వెబ్‌సైట్ www.gitam.edu/gim ద్వారా దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) నిర్వహిస్తున్న ఎమ్‌బిఎ ఇంటర్నేషనల్ బిజినెస్, ఎమ్‌బిఎ ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఎమ్‌బిఎ గ్లోబల్ లాగిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ బిజినెస్ అనలటిక్స్ కోర్సులలో ప్రవేశానికి గాను జిఎస్ఐబి ఎంట్రన్స్ టెస్ట్ (జెట్) నిర్వహిస్తున్నారు. దీనికి ఆన్‌లైన్‌లో www.gsib.org ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

జ గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా ఆంగ్ల భాషా, సాహిత్యాలపై ఎమ్.ఎ. ఇంగ్లీష్ పీజీ కోర్సును నిర్వహిస్తున్నారు. ఎమ్.ఎ.ఇంగ్లీష్ కోర్సుతో పాటు ప్రొఫెషనల్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ ప్రోగ్రామ్, విదేశీ భాషలలో సైతం సర్టిఫికేట్ కోర్సులను స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా నిర్వహిసున్నారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందడానికి ఆసక్తిగల విద్యార్థులు గీతం విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్‌ను సంప్రదించవచ్చు. అదనపు సమాచారం కోసం అడ్మిషన్ల డైరక్టర్‌ను 9705748318, 7207361878 నంబర్లలలో సంప్రదించవచ్చు.

గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఐదేళ్ల బిబిఎ, ఎల్ఎల్‌బి మరియు బిఎ, ఎల్ఎల్‌బి కోర్సులలో 2018 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు. అలాగే డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు మూడేళ్ల ఎల్ఎల్‌బి కోర్సులో ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2018) లో ర్యాంకు ఆధారంగా ఈ ప్రవేశాలు ఉంటాయి.

# యథేచ్ఛగా ఇసుక రవాణా



యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెం శివారు శారదానదినకు గోకివాడ ఆయకట్టు ఉంది. ఆ ఆయకట్టుకు కుడి పక్కగా సోమలింగపాలెం వారి పొలంలో సాగు భూమి కలదు. గత మూడు సంవత్సరాల క్రితం వచ్చిన హుదూద్ తుపాన్ తాకిడికి అకాలువ గట్టు పూర్తిగా పోయింది. దీంతో ఇసుక ఆ పక్కగా గల సాగుభూమిలో కొట్టుకు వచ్చింది. తుపాన్ తాకిడికి పాడైన కాలువల గట్టు నిర్మించుటకు జలవనరులశాఖ వారు టెండర్లు ప్రకారం ఆ గట్టు నిర్మాణం చేపడుతున్నారు. ఆ గట్టునకు వేరే ప్రాంతం నుండి మట్టి తెచ్చి ఆ గట్టు పూర్తి చేయాల్సి ఉంది. అలా కాకుండా ఆ పక్కగా గల పంట పొలములో ప్రొక్లెయిన్ సహాయంతో మట్టి తీసి పగటి సమయంలో కాలువ చేయడం, ఈ కాంట్రాక్టర్, సోమలింగపాలెం వారు ఆరు ట్రాక్టర్లతో ఆ పూర్తి ఇసుకను రాత్రి వేళల్లో దొంగచాటుగా పట్టుకుపోతున్నారు. ఆ ప్రాంత రైతులు ఆపిన వారిని కొట్టడం, చంపుతానని బెదిరించడం చేస్తున్నారు. ఇప్పటికైనా జలవనరులశాఖ, రెవెన్యూ డిపార్టుమెంట్‌వారు, పోలీసు వారు వీరికి రక్షణ కల్పించి ఆ ప్రాంత రైతుల సాగు భూములకు కాపాడాలని కోరుతున్నారు. సోమలింగపాలెం పక్కన పక్కన ఎక్కడ చూసినా ఇసుక నిల్వలు వేయడం, ఈ కాంట్రాక్టర్ రెండు లారీలు, రెండు ట్రాక్టర్లు, సోమలింగపాలెం ఆరు ట్రాక్టర్లతో రోజుకు ఇసుక రవాణా చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రహించి ఈ ఇసుక దందా ఆపాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ వై.అప్పలరాజును వివరణ కోరగా ఈ తవ్వకాల విషయం మా దృష్టికాలేదన్నారు. ఇసుక తవ్వకాలకు ఎక్కడా పర్మిషన్ ఇవ్వలేదన్నారు. గతంలో ఇసుక తవ్వకాల ప్రాంతాల్లో విఆర్వోల పర్యవేక్షణలో ఉంచామన్నారు. ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.


**మిలటరీ ఇంజనీర్ సర్వీసెస్**

**ఇ-టెండర్లు కోరుతూ ప్రకటన**

**చీఫ్ ఇంజనీర్ నేవీ, స్టేషను రోడ్డు, విశాఖపట్నం-530004** వారు భారత రాష్ట్రపతి తరపున కింది పని కొరకు సింగిల్ స్టేజి రెండు కవర్ల బిడ్ పద్దతిన ఆన్‌లైన్ ఐటమ్ రేటు బిడ్ల ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. **పని పేరు.** : ఐసిజిఎస్ తొండియార్‌పేట్ చెన్నై వద్ద స్టోరేజ వసతి, అడ్మినిస్ట్రేటివ్ కాంప్లెక్స్‌లకు ఎయిర్ కండిషన్ మరియు సిజిఎస్‌డి కొరకు సంబంధిత మౌలిక వసతుల కల్పన
2. **అంచనా విలువ** : రూ. 87.50 లక్షలు
3. **పని పూర్తి కాలము** : ఆరు నెలలు
4. **టెండరు ఐడి** : 2018-ఎంఇఎస్-173535-1

పూర్తి వివరాలకై వెబ్‌సైట్లు www.mes.gov.in ను మరియు www.defproc.gov.in ను దర్శించండి

(సం). సదాశివం
ఇఇ ( క్యుఎస్ & సి )
డిప్యూటీ డైరెక్టర్ (కాంట్రాక్ట్) చీఫ్ ఇంజనీర్ కొరకు

davp 10102/11/2616/1718



**మిలటరీ ఇంజనీర్ సర్వీసెస్**

**ఇ-టెండర్లు కోరుతూ ప్రకటన**

**చీఫ్ ఇంజనీర్ నేవీ, స్టేషను రోడ్డు, విశాఖపట్నం-530004** వారు భారత రాష్ట్రపతి తరపున కింది పని కొరకు సింగిల్ స్టేజి రెండు కవర్ల బిడ్ పద్దతిన ఆన్‌లైన్ ఐటమ్ రేటు బిడ్ల ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. **పని పేరు.** : సిజిఆర్ఏ ట్యుటికొరిన్ వద్ద సివిల్ ఆఫీసర్ల వసతి కల్పన
2. **అంచనా విలువ** : రూ. 2.10 కోట్లు
3. **పని పూర్తి కాలము** : పద్దెనిమిది నెలలు
4. **టెండరు ఐడి** : 2018-ఎంఇఎస్-173447-1

పూర్తి వివరాలకై వెబ్‌సైట్లు www.mes.gov.in ను మరియు www.defproc.gov.in ను దర్శించండి

(సం). సదాశివం
ఇఇ ( క్యుఎస్ & సి )
డిప్యూటీ డైరెక్టర్ (కాంట్రాక్ట్) చీఫ్ ఇంజనీర్ కొరకు

davp 10102/11/2615/1718


## జగన్‌తోనే పేదలకు రాజన్న బంగారు రోజులు

కాకినాడ: కె గంగవరం మండలం అంజూరు గ్రామంలో పేద ప్రజల జీవితాలలో ఆనందం నింపి వారి భవిష్యత్తు కు భరోసా నిచ్చిన దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి స్వర్ణ యుగాన్ని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మాత్రమే తిరిగి తీసుకురాగలరని ఆపార్టీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ యణమదల మురళి కృష్ణ అన్నారు .

## యువతకు చేరువగా ఆకాశవాణి

విశాఖపట్నం : గ్రామీణ యువతకు చేరువయ్యే విధంగా ఆకాశవాణి తన సేవలను అందిస్తోందని ఆకాశవాణి కేంద్రం స్టేషన్‌డైరెక్టర్ కాకరపర్తి సత్యనారాయణ మూర్తి అన్నారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో క్రిష్ణవీర్ అభిషేక్, డాక్టర్ కె.శాంతి, ఆదిత్యలు రచించిన ' ఎమోషనల్ ఇంటిలిజెన్స్ డ్రివెన్ ఎమోషనల్ లాంగ్వేజ్ టీచింగ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ వత్తిడిరహితంగా ఆసక్తిదాయకంగా తరగతి గది బోధన విధానం ఉండాలన్నారు. తద్వారా గ్రామీణ అభ్యాసకులకు సైతం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.

కార్యక్రమంలో అభిషేక్, డాక్టర్ కె.శాంతి, బి.వి.కె చైతన్య, వి.వి.ఎస్ పద్మిని, ఎల్.శ్రావణి, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## *14న కె. వి. మహదేవన్ సంగీత విభావరి*

**- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం : ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14న ప్రఖ్యాత సినీ సంగీత దర్శకులు కె.వి.మహదేవన్‌కు స్వర నీరాజనం పేరిట సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు తెలిపారు. ప్రఖ్యాత సినీ సంగీత దర్శకులు కె.వి.మహదేవన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన గోడపత్రికను రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం ఆవిష్కరించారు.

# నూకాంబిక అమ్మవారి జాతరకు విస్తృత ఏర్పాట్లు



## 16న నూకాంబిక అమ్మవారి జాతర

- రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు
- పిఎంఎల్ ట్రస్ట్‌నుంచి లక్ష వాటర్ ప్యాకేట్ల్ సరఫరా

ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మరో నాలుగురోజుల్లో ప్రారంభం కానుంది. ఈనెల 16 వ తేదీ శుక్రవారం రాత్రి నుంచి వచ్చే నెల 16 వ తేదీ వరకు నెలరోజులపాటు అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఇప్పటికే అమ్మవారి ఘటాలను పట్టణ పురవీధుల్లో ఊరేగిస్తూ జాతరపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. భక్తులు కూడా అమ్మవారి మాలాధారణ ధరించి, పూజలు చేపడుతున్నారు. ఈ జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు తరలిరానున్నారు. ఈ నేపద్యంలో జాతరకు సంబందించిన ఏర్పాట్లుపై ఆలయ ప్రాంగణ కళ్యాణ మండపంలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే పీలా సమావేశమయ్యారు. జాతర ఏర్పాట్లపై చర్చించారు. అశేష సంఖ్యలో జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ఏర్పాట్లు ముమ్మరం చేయాలన్నారు. మున్సిపల్, ఏరియా ఆసుపత్రి ఆర్టీసీ, పోలీస్ విద్యుత్ శాఖ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీకేడ్లు కూడా భారీగా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖను కోరారు. ఈ జాతర సందర్భంగా రాష్ట్ర మంత్రులు, గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు, అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. జాతరకు విచ్చేసిన భక్తులకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అలాగే తన పిఎంఎల్ ట్రస్ట్ నుంచి లక్ష వాటర్ ప్యాకిట్లు సరఫరా చేస్తామన్నారు. అమ్మవారి ఆలయ ఆదాయాన్ని ఈ ఏడాది నాలుగున్నర కోట్లకు పెంచటమే లక్ష్యంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చర్యలు చేపడతామన్నారు. జాతరలో ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా, బైపాస్ రోడ్డు, తోటాడ జంక్షన్‌లో ఆర్టీసి బస్‌లకు స్టాప్ కల్పించాలని సంబందింత అధికారులను సూచించారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కడికక్కడ మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని జీవిఎంసీ జోనల్ అధికారులను ఆదేశించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే దివ్యాంగులకు ప్రత్యేకంగా సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాతరలో భాగంగా శుక్రవారం రాత్రి దేవస్థానం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జాతరను పురస్కరించుకుని అమ్మవారికి చేయించిన 293 గ్రాముల హారాన్ని తల్లికి అలంకరించనట్లు పేర్కొన్నారు.

వీటి రక్షణకి పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ సహాయ కమీషనర్ ఎస్. సుజాత మాట్లాడుతూ ఈనెల 16 వ తేదీనుంచి ప్రారంభమయ్యే జాతర మహోత్సవాలు వచ్చే నెల 16 వ తేదీవరకు నెల రోజుల పాటు (నెల పండుగ) కొనసాగుతాయని స్పష్టం చేసారు. ఇప్పటికే జాతరకు సంబందించి అన్ని ఏర్పాటు దాదాపు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, బుద్ద నాగజగదీష్, బిఎస్ఎంకే జోగినాయుడు, ఆడారి జగన్నాధరావు, డాక్టర్ కెకెవి నారాయణరావు, తాకాశి ఉమామహేశ్వరరావు, పలక సత్యనారాయణ, డిఎస్పీ కేవి రమణ, ఎన్టీఆర్ ఆసుపత్రి సూపరిడెంట్ జగన్‌మోహరావు, సిఐలు వై. మురళీరావు, ఎస్. కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

భీమునిపట్నం : తగరపువలస 8 వ వార్డు కు చెందిన ఇంటి.అప్పలనర్సయ్య, మృతి చెందారు. కాగా చంద్రన్నభీమా పరిహారం క్రింద ఆయన భార్య కీ చంద్రన్నభీమా పరిహారం రెండులక్షల రూపాయుల మంజూరు పత్రం అందజేశారు. భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చిక్కాల విజయబాబు అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో తగరపువలస టి.డి.పి.జోన్ అధ్యక్షులు కొప్పల రమేష్,రవ్వ వెంకటరావు, కొప్పల.కృష్ణ ,తమ్మిన సూరిబాబు, భీమా మిత్ర వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎ.ఆర్. పోలీస్ వారికి మైక్యూర్ ఆసుపత్రి వారి

# ఉచిత బి.ఎల్.ఎస్ శిక్షణ కార్యక్రమం




విశాఖపట్నం : సిటీ ఆర్మ్డ రిజర్వు పోలీసు బందోబస్తునకు డి.ఎస్.పి. ( ఏ.అర్ ) శ్రీ ఎన్.ఎస్.ఎస్. శేఖర్ గారి సౌజన్యంతో మైక్యూర్ ఆసుపత్రి యొక్క ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ వారిచే బేసిక్ లైఫ్ సపోర్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అకస్మాత్తుగా వచ్చు గుండె నొప్పికి తక్షణమే చేసే సి.పి.అర్. ( కార్డియో పల్మనరీ రేసుస్కిటిషన్ ) టెక్నిక్ ,మూర్ఛ వ్యాధిగ్రస్తులకు చేసే ప్రధమ చికిత్స విధానం, తలకు / వెన్నుముక్క కు ప్రమాదవసాత్తు బలమైన గాయాల పాలైనవారికి , పాము కాటు మొదలగు విషపు జంతువుల దాడికి గురియైన వారికి , చొకింగ్ మొదలగు ప్రాణాంతకరమైన పారిస్తుతులలో ఎటువంటి ప్రధమ చికిత్స విధానాన్ని మరియు మద్దతిని ఆచరించి వారి ప్రాణాల్ని కాపాడే ప్రయత్నం చేయాలో మానికిన్స్ ద్వారా సుమారు 200 మంది రక్షకభటులకు అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా మైక్యూర్ యాజమాన్యం వారు మాట్లాడుతూ ప్రాణాపాయ పరిస్థితుల్లో చేయవలసిన ప్రాధమిక మద్దతులకు సంబంధించిన బేసిక్ లైఫ్ సపోర్ట్ కార్యక్రమాలను విశాఖపట్నం లో గల మరిన్ని రక్షక వ్యవస్థలకు , సామాన్యులకు ఉచితముగా శిక్షణ కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో డి.ఎస్.పి శ్రీ ఎన్.ఎస్.ఎస్. శేఖర్ , రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీ పి. నాగేశ్వర రావు గారు , శ్రీ ఎన్.వి.రమణ గార్లు , సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ నాయుడు , మైక్యూర్ ఆసుపత్రి కి సంబందించిన వైద్యులు డాక్టర్ రతన్ సింగ్ , ఏ.జి.ఎం. శ్రీ వి. శ్రీనివాస్ గారు, మేనేజర్ శ్రీ ప్రసన్న , గౌరీనాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఐఆర్ గంగాధర్



అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఐఆర్ గంగాధర్‌ను నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు పసుపులేటి బాలరాజు ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, విధానాలకు కట్టుబడి పార్టీని నియోజకవర్గంలో అభివృద్ధి పరుస్తామని ఈ సందర్భంగా గంగాధర్ పేర్కొన్నారు.



***ఈ రోజు గౌరవ మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు ఆనందపురం మండలం విలేకరులకు ఇళ్ళ స్థలాలు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎన్ఎమ్ ట్రస్టు చైర్మన్ గంటా రవితేజ భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ విజయ్ బాబు , ఏఎంసీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు , గిడ్డంగుల డైరెక్టర్ మణి శంకర నాయుడు , కోరాడ రాజబాబు , బి ఆర్ బి నాయుడు , చెన్నా నరసింహారావు , వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ , మాజీ జడ్పీటీసీ బమ్మిడి ఉమ గారు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.***

# విజయభాను సంపాదకీయం

## ఎవరి ఇష్టం వారిది

వ్యక్తిగత అంశాలలోకి చట్టం చొరబడకూడదనేది హదియా కేసులో సుప్రీంకోర్టు తీర్పుతో మరోసారి స్పష్టమైంది. ఇద్దరు యుక్త వయస్కులు ఇష్టపడి వివాహం చేసుకుంటే, అడ్డుకునే అధికారం ఎవరికీ ఉండదని హదియా కేసులో సుప్రీంకోర్టు చరిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. హదియా వివాహం చెల్లదంటూ కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసింది. హదియా భవిష్యత్తులో చట్టం ప్రకారం తనకు నచ్చిన రీతిలో నడుచుకోవచ్చునని ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, ఇతర న్యాయమూర్తులు ఎ.ఎం.ఖన్విల్కర్, డి.వై.చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టు హదియా వివాహాన్ని రద్దు చేయకపోవలసిందని కూడా వ్యాఖ్యానించింది. వివాహం, బహుళత్వం అనేవి మన సంస్కృతికి ప్రాథమి క మూలమనీ, దేశంలోని బహుళత్వాన్ని దీక్షతో కాపాడాలని జస్టిస్ చంద్రచూడ్ తీర్పులో పేర్కొన్నారు. వివాహ విషయంలోకి చట్టం చొరబడితే, పౌరుడి వ్యక్తిగత ఇష్టాలలో రాజ్యం జోక్యం చేసుకున్నట్టవుతుందని ఆయన వివరించారు. యుక్తవయసు వచ్చిన వారు తమకు నచ్చినవారి ని వివాహమాడితే రాజ్యమే కాదు, తల్లిదండ్రులు కూడా పెత్తనం చేయకూడదని ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా స్పష్టం చేశారు. అయితే ఈ వివాహం వెనుక ఒక ముఠా పనిచేస్తున్నదనే ఆరోపణలపై జాతీయ దర్యాప్తు బృందం(ఎన్ఐఏ) తన దర్యాప్తును కొనసాగించవచ్చునని న్యాయస్థానం అనుమతించింది. యుక్తవయసు యువతి రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించడానికి మీరు (ఎన్ఐఏ) , నేను లేము. మీ దర్యాప్తు సాగించుకోవచ్చు. కానీ వివాహం జోలికి వెళ్ళవద్దు. ఏదైనా దర్యాప్తు చేయండి కానీ వివాహ విషయంపై కాదు అని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఒక యువతి తల్లిదండ్రుల అభిమతానికి విరుద్ధంగా మతం మార్చుకుని తనకు నచ్చిన వ్యక్తిని వివాహమాడటం ఈ మొత్తం వివాదానికి కార ణం. కేరళకు చెందిన అఖిల అనే యువతి ఇల్లు విడిచివెళ్ళి ఇస్లాంలోకి మారి, హదియాగా పేరు మార్చుకుని ముస్లిం వ్యక్తిని వివాహమాడింది. ఆమె ఇల్లు విడిచిపోయిన నేపథ్యంలో, కుమార్తె కనిపించడం లేదంటూ తండ్రి పోలీసులకు ఫిర్యా దు చేశాడు. తన కుమార్తె మనసు మార్చి, బలవంతంగా వివాహం చేశారని ఆయన ఆరోపించారు. కానీ హదియా మాత్రం బుద్ధిపూర్వకంగానే ఈ నిర్ణయాలు తీసుకున్నానని వెల్లడించింది. కేరళ హైకోర్టు ఈ వివాహాన్ని రద్దు చేయడమే కాకుండా, యువతి స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. 24 ఏండ్ల అమ్మాయి బలహీనంగా సున్నితంగా ఉంటుందనీ, ఎన్నో విధాలుగా ఆమెను లోబరుచుకోవచ్చునని, ఆమె పెండ్లికి జీవితంలో ఎంతో ప్రాధాన్యం ఉన్నది కను క, తల్లిదండ్రుల ప్రమేయంతో జరుగాలని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ విధంగా హైకోర్టు వివాహాన్ని రద్దుచేయడం సరికాదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. యుక్తవయసు యువతిగా, తన భర్త ఎవరనేది నిర్ణయించుకునే హక్కు ఆమెకు ఉన్నదని పేర్కొన్నది. యువతి భర్త కానీ, ఆయనకు సంబంధించి న వారు కానీ నేరస్థులైతే, వారిపై ఆయా చట్టాల ప్రకారం దర్యాప్తు జరపవచ్చు. కానీ వివాహం అనేది వారి వ్యక్తిగత అంశం. వివాహం ఇరువురి ఇష్టం మీద ఆధారపడి ఉంటుంది. యువతి ని వివాహం చేసుకున్న వ్యక్తి మంచి వాడా చెడ్డవాడా? ఆమె నిర్ణయం సరైనదేనా? అనేది చట్టానికి సంబంధించిన అంశం కాదు.కాని హైకోర్టు హదియా వివాహాన్ని రద్దు చేయడమే కాకుండా ఆమెను తల్లిదండ్రులకు అప్పగించింది. దీంతో బలవంతంగా తల్లిదండ్రుల ఇంట గడుపవలసి వచ్చింది. మనసు మార్చుకోవాలంటూ తల్లిదండ్రుల తెస్తున్న ఒత్తిడిని భరిస్తూ గడిపింది. సుప్రీంకోర్టు ముందుకు ఈ కేసు రాగానే మొదట ఆమెను తల్లిదండ్రుల ఇంటినుంచి ఆమె చదువుతున్న కళాశాల హాస్టల్‌కు మకాం మార్పించింది. ఇప్పుడు ఆమె ఇష్టానుసారం బతకవచ్చునని తేల్చడంతో హదియాకు భర్త దగ్గరికి వెళ్ళే అవకాశం కలిగింది. భారతీయ సమాజం వైవిధ్యభరితమైంది. వ్యక్తులకు కులమతాలతో నిమిత్తం లేకుండా ఇష్టం వచ్చిన వారిని వివాహమాడే హక్కు ఉన్నది. కానీ కుటుంబం నుంచి ఆధిపత్యవర్గాల నుంచి వారి వివాహానికి అవరోధాలు ఎదురుకావడం సాధారణం. ఈ నేపథ్యంలో యువతీయువకు ల ఇష్టాన్ని గౌరవించే రీతిలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రాధాన్యం సంతరించుకున్నది. ఒక్కోసారి ఒకే సామాజికవర్గం వారయినప్పటికీ వారి వివాహానికి తల్లిదండ్రుల నుంచి అవరోధాలు ఎదురవుతుంటాయి. పిల్లలు తమ ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా పెద్దలు చెప్పిన పెండ్లి చేసుకోవలసి వస్తుంది. ప్రత్యేకించి కుమార్తెలకు తమ వివాహంపై నిర్ణయాధికారం ఇవ్వరు. కుమార్తె ఇల్లు విడిచివెళ్లి వివాహం చేసుకుంటే తల్లిదండ్రులు యువకుడిపై అపహరణ కేసు పెడుతుంటారు. తల్లిదండ్రులు ప్రాబల్యం గలవారైతే, బెదిరింపులకు దిగడం సాధారణం.

# ఎన్టీఆర్ గృహనిర్మాణానికి భూమిపూజ



పరవాడ :పరవాడ మండలంలో ఈ.బోనంగి రెవెన్యూ బోద్దపువాని గ్రామం లో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకమునకు సోమవారం పెందుర్తి నియోజక వర్గ ఇన్ చార్జి బండారు అప్పలనాయుడుతో పాటుపరవాడ జిల్లా ప్రాదేశిక సభ్యులుపైల జగన్నాధరావు కలిసి భూమి పూజ చేసారు. ఈ సందర్బంగా పెందుర్తినియోజకవర్గసమన్వయకర్త బండారు అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సొంత ఇంటి కళ నేరవేచ్చడమే ప్రభుత్వ లక్ష్యం మని అన్నారు. జడ్పటీసి సభ్యులుపైల జగన్నాద రావు మాట్లడుతూ అర్హులైన నిరుపేదలు అందరికీ గూడు కల్పించాలనీ ఉద్దేశంతోన ే ముఖ్యమంత్రిఎన్టీఆర్ గృహనిర్మాణ పధకాన్నిప్రవేశపెట్టారని అన్నారు. ఈ అవకాశాన్నిఅర్హులైనలబ్ధిదారులుఅందరూసద్వినియోగంప రిచికోవాలనిసూచించారు.ఈ కార్యక్రమం లో ఈ.బోనంగి సర్పంచ్ బొద్దపు నూకరత్నం,గొర్లివాని పాలెం ఎంపిటిసి డాక్టర్ గొర్లి శ్రీనువాసరావు,మాజీసర్పంచ్ మేడిశెట్టి అప్పారావు, ఉపసర్పంచ్ బుగిడి గొవింద్ , వైస్ ఎంపిపి చింతకాయల ముత్యాలుసుజాత, మేడిశెట్టి బాలాజీ నాయుడు, ఇందలకొండలరావు పాల్గొన్నారు.

# తొమ్మిది మంది మిలీషియా సభ్యులు లొంగుబాటు



ఏఎస్పీ ఎదుట లొంగిపోయిన మిలీషియా సభ్యులు

నర్సీపట్నం: తొమ్మిది మంది మిలీషియా సభ్యులు సోమవారం నర్సీపట్నం ఏఎస్పీ అరిఫ్‌హఫీజ్ ఎదుట లొంగిపోయారు. కొయ్యూరు మండలం యు.చీడిపాలెం పంచాయతీ జెర్రిగొంది చెందిన వారన్నారు. జర్త వెంకటరావు(25), కొర్రా దాసు(27), కొర్రా లింగరాజు(22), కొర్రా జగ్గారావు(24), పాలిక రమేష్(23), పాలిక నర్సు(20), కొర్రా బంధు(21), కొర్రా బంగార్రాజు(22) లొంగిపోయారని తెలిపారు. వీరు నిషేదిత మావోయిస్టులైన కుడుముల వెంకటరావు అలియాస్ రవి, విఆర్ఎల్ గోపాల్ అలియాజ్ ఆజాద్‌లు మూడు సంవత్సరాల క్రితం భయపెట్టి బల వంతంగా మిలీషియా సభ్యులుగా నియమించి అక్రమంగా ఆయుధాలు, కలిగి ఉండి సంచరిస్తున్న నిషేదిత మావోయిస్టులకు భోజనాలు అందించ డానికి, వారిని ఒక గ్రామం, నుండి మరొక గ్రామానికి దారి చూపించడానికి ప్రజలను భయపెట్టి బలవంతంగా మావోయిస్టు సమావేశాలకు తరలించడం వారు చేసే అసాంఘిక కార్యక్రమాల్లో పాలుపంచు కోవడానికి వారిని అన్ని విధాలుగా సహకరిస్తున్నారన్నారు. పోలీసులు వారి కదకలిలను వారికి ఎప్పటికప్పుడు తెలియజేయడం వంటి కార్యక్రమాలు పాల్గనడం జరిగిందన్నారు. మావోయిస్టులు భయపెట్టి బలవంతంగా తీసుకొని వెళ్లడం వలన వారికి సమకరించినట్లు మావోయిస్టులు హింసాత్మకంగా విధానాలు చూసి అటువంటి అసాంఘిక కార్యక్రమాలు తప్పు అని తెలుసుకొని స్వేచ్ఛయూతమైన జీవనం కోసం వీరు లొంగిపోయినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

# చింతపండు విక్రయాలు ప్రారంభం



విశాఖపట్నం: గిరిజన సహకార కార్పొరేషన్ (జిసిసి) ఆధ్వర్యంలో పిక్కతో కూడిన చింతపండు విక్రయాలు ప్రారంభిం చారు. ఎంవీపీ కాలనీ రైతుబజారులో జిసిసి కేంద్రంలో 3 కిలోలు రూ.100 చొప్పన పిక్కతో కూడిన చింతపండు అందుబాటు లోకి తీసుకువచ్చారు. పిక్కతో కూడిన చింతపండు రైతుబజారులో రూ.50 కాగా, బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.60 నుంచి రూ.70 వరకు పలుకుతోంది. జిసిసి మాత్రం 3కిలోల పిక్కతో కూడిన చింతపండు కేవలం రూ.100లకే విక్రయిస్తున్నారు. దీంతో విక్రయాలు ఆశా జనకంగా వున్నాయి. కేవలం రైతు బజారులోనే కాకుండా జిసిసి అవుట్‌లెట్లలో సైతం వీటిని నగరవాసులకు అందుబాటులోకి తీసుకురానున్నారు.

# మాతృమూర్తి సేవా పురస్కారం - మార్చి 2018

విశాఖపట్నం: అమ్మ అన్నది ఒక కమ్మని మాట. అది ఎన్నెన్నో తెలియని మమతల మూట అన్నారు దాశరథి. అమ్మంటే అనురాగం, ఆప్యాయత, అమ్మంటే అనిర్వచ నీయమైన ఆనందానుభూతి.

ప్రేమకు నిలువెత్తు రూపం. జీవితంలో ప్రాపంచిక విషయాలు తెలియచేసే విద్యాలయం అమ్మ. తనకు వృద్ధాప్యం వచ్చినా సంతానానికి అరవైఏళ్లు దాటినా వాళ్లను పసిపాపలుగానే ఊహించుకుని ఓపిక వున్నంత వరకూ సేవను, ప్రేమనుపంచే మహా ప్రేమాన్విత అమ్మ. ఈ నేపథ్యంలో 'అమ్మ'ను ప్రేమగా చూసుకునేవారికి 'మాతృ మూర్తి సేవా పురస్కారం'తో సత్కరించాలని మేడా బుజ్జమ్మ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు, విశాఖపట్నం వారు నిర్ణయించారు.

మేడా బుజ్జమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా మార్చి 22వతేదీన తొలిసారిగా ఈ పురస్కారాలను పౌర గ్రంధా లయంలో సా.6గంటలకు ప్రదానం చేస్తున్నామని తెలిపారు.

# యలమంచిలిలో హడలెత్తిస్తున్న కుక్కలు

యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కుక్కలను చూస్తే ప్రజలు హడలెత్తిపోతున్నారు. నిత్యం ఏదో ఒక చోట కుక్కల బారిన పడి గాయాల పాలవుతున్నారు. అలాగే దూడలను సైతం కుక్కలు దాడి చేసి మృత్యువాతకు కారణమౌతున్నాయ. గత నెల 5వ తేదీ నుంచి నేటి వరకు కుక్క కాటుకు గురై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వారి సంఖ్యలో 190 మంది ఉన్నారు. పట్టణంతో పాటు శివారు గ్రామాల్లో సైతం కుక్క కాటుకు గురవుతున్న సంఖ్య కూడా అధికమే. సుమారు మూడు నెలల క్రితం మున్సిపల్ అధికారులు పట్టణంలో 250 కుక్కలు ఉన్నట్లు అంచనా వేసి వీటన్నింటికి పిల్లల నియంత్రణకు శస్త్ర చికిత్సలు చేశారు.

# సమకవి సమయం

## 'పెద్దయ్య'

అయ్యరో! అయ్యా! అయ్య పెద్దయ్య  
తిరుపతి-తిరుమల అయ్య వెంకయ్య  
వైకుంఠ పురగిరి వాసయ్య శ్రీనివాసయ్య  
నీ లీలు అపురూపమయ్యా!  
మరి రాలేం, అన్నోలను మరి, మరి  
రప్పించుకుంటున్నావయ్యా!  
మూల-మూల గ్రామాల జనులు  
మూల - మూల రాష్ట్రాల జనులు  
మారు-మూల దేశాల జనులు  
కలిసే చోటు నీ పురగిరి వాసమేనయ్యా! ... ॥అయ్యరో॥  
వివిధ కులాల ప్రజలు  
వివిధ భాషల ప్రజలు  
నీ చల్లని చూపుకై ఏతెంచుచున్నారయ్యా!  
సమైక్యతా భావం నేర్చుకొనే చోటు నీ వాసమేనయ్యా!  
వివిధ నిషాపరులు - నిషాలను  
నిష్క్రమించుచోటు - నీ పురుగిరి వాసమేనయ్యా!  
మనుష్యుల కర్మాగారం నెలకొల్పావయ్యా  
నీ దర్శనమై, ఆ కర్మాగారం నుండి బైటకు రావాలంటే  
మళ్లీ తల్లి కడ్పు నుండి పుట్టినట్లు అన్పిస్తుందయ్యా! ...॥అయ్యరో॥  
వేంగమాంబ పెట్టె అన్నపుముద్దలు  
కడుపారా భుజించామయ్యా!  
అది - నీ వల్లే- నీవల్లే  
అన్నమయ్య కీర్తనలు  
చేవులారా విన్నామయ్యా!  
అది నీ వల్లే... నీ వల్లే  
బ్రహ్మోత్సవాల వైభవం  
కనులారా తిలకించామయ్యా!  
అది - నీ వల్లే.. నీ వల్లె ...॥అయ్యరో॥

రచయిత  
యల్.సిద్ధు  
సెల్ నెం: 7702977293

# పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: ఏకాదశి మ.1.11; ఉత్తరాషాడ మ.12.14; సా.వ.4.37ల 6.23.

మంగళవారం 13-03-2018

a **మేషం** : ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రముఖుల సహకారంతో మీ సమస్య పరిష్కారమవుతాయి. భాగ స్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. b **వృషభం** : స్త్రీలకు తల, మెడ, నడుము, నరా లకు సంబంధించిన చికాకులు ఎదుర్కొనక తప్పదు. రావలసిన ధనం సకాలంలో అందుట వలన పొదుపు దిశగా మీ ఆలోచనలుంటాయి. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు. c **మిథునం** :విద్యా ర్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు, స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి అందుకు తగిన ప్రోత్సాహం లభి స్తాయి. బంధుమిత్రుల రాకపోకలు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుస్తుంది. d **కర్కాటకం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల ఓర్పు, నేర్పు వ్యవహరించ వలసివస్తుంది. స్త్రీలకు వాహనం నడుపుతున్నప్పుడు ఏకాగ్రత అవసరం. సోదరీ సోదరుల మధ్య అవగాహన కుదురుతుంది. బంధువుల కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసివస్తుంది. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. e **సింహం** : మొక్కుబడులు తీర్చుకోవాలనే మీ సంకల్పం నెరవేరు తుంది. బంధువుల నుంచి ఒత్తిడి, మొహమాటాలు ఎదుర్కొంటారు. ఎదుటివారిని అతిగా విశ్వసించటం మంచిది కాదని గమనించండి.. f **కన్య** : కొత్తగా చేపట్టిన వ్యాపారాలలో పోటీతత్వం ఆందోళన కలిగిస్తుంది. నిరు ద్యోగులకు ఇంటర్వ్యూల్లో ఏకాగ్రత ముఖ్యం. ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదుటి వారిని సలహా అడగడం మంచిదని గమనించండి. మీ జీవిత భాగస్వామి సలహా పాటించి లబ్ధి పొందుతారు. g **తుల** : విందులు, దైవ పుణ్యకార్యాల్లో పాల్గొం టారు. ఉపాధ్యాయులకు సదవకాశాలు లభిస్తాయి. మీ కళత్ర ఆరో గ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. మీ సామర్థ్యానికి ఆశించినంత ప్రతిఫలం లభి స్తుంది. స్త్రీలు దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. h **వృశ్చికం** : ప్రైవేట్ సంస్థలలోని వారికి విదేశాలు వెళ్ళే అవకాశం లభిస్తుంది. స్తీలు విలువైన వస్తువులు చేజార్చుకునే ఆస్కారం ఉంది. ఇళ్ల స్థలాలు, పొలాల అమ్మకంలో పునరాలోచన మంచిది. ఏజెంట్లకు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మినహా ఆర్థిక సంతృప్తిఉండదు. i **ధనుస్సు** : విద్యార్థులు ఉపాధ్యాయులతో ఏకీభవించలేకపోతారు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. బంధు మిత్రులతో సఖ్యత నెలకొంటుంది. సోదరీ, సోదరులతో ఏకీభవించలేకపోతారు. j **మకరం** : చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. రాజకీయ నాయ కులు సభలు, సమావేశాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. మీ సంతానం విద్య, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. వృత్తి, వ్యాపార రంగాల వారికి సదవ కాశాలు లభిస్తాయి. k **కుంభం** :నూతన ప్రదేశ సందర్శనలు ఉల్లాసాన్ని స్తాయి. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. వాతా ఎమవరణంలో మార్పు రైతులకు ఆందోళన కలిగిస్తుంది. వ్యవసాయ, తోటల రంగాల వారికి వాతావరణం అనుకూలిస్తుంది. L **మీనం** :వ్యాపారాభివృద్ధికి అహర్నిలు శ్రమిస్తారు. ఖర్చులు, చెల్లింపులలో ఏకాగ్రత వహించండి. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకో గలగుతారు.

# ఘనంగా వైకాపా ఆవిర్భావ వేడుకలు

విజయనగరం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు జిల్లాలో ఘనంగా జరిగాయని శాసనమండలి సభ్యులు, వైకాపా ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. సోమవారం పార్టీ 8వ ఆవిర్భావ వేడుకలలో భాగంగా విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో కోలగట్ల ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం వైఎస్ జగన్ నాయకత్వం వర్ధిల్లాలి అని కార్యకర్తలు నినాదాల మధ్య పార్టీ జెండాను కోలగట్ల ఎగురవేశారు. 200 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున నిలబడి, ప్రజా సంక్షేమమే ఊపిరిగా నిరంతర పోరాటాలు చేస్తోందన్నారు.

వైఎస్ఆర్ చూపిన బాటలో నడుస్తూ, వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నా మన్నారు. రాజన్న రాజ్యం రావాలని, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

ప్రజా సంక్షేమమే ఊపిరిగా రాష్ట్ర ప్రజల కష్టాలనున స్వయంగా తెలుసుకునేందుకు ప్రజా సంకల్పయాత్ర పేరుతో గత నాలుగు నెలలుగా ప్రజల మధ్య ఉంటూ ఆరు జిల్లాల్లో విజయవంతంగా పాదయాత్ర ముగించుకుని 7వ జిల్లాలో అడుగుపెడుతున్నారని, ప్రతీచోట ప్రజా సంకల్పయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ చేసిన మోసాలను ప్రజలు గుర్తించి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం కావాలని, రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

జగన్‌కు వస్తున్న ప్రజా స్పందన చూసి ఏమీచేయాలో పాలుపోక ఎన్నికలలో లబ్ధిపొందాలని ప్రజల వద్ద మొసలికన్నీరు కారుస్తోందన్నారు. ప్రజల కోసమే అశోక్ గజపతిరాజు తన పదవికి రాజీనామా చేసారని గొప్పలు చెబుతున్న దేశం పార్టీ నేతలు తమ పదవులకు రాజీనామాలు చేస్తే బాగుండునన్నారు.

అశోక్ గజపతిరాజు తన రాజీనామా లేఖలో మంత్రి మండలి సభ్యుడిగా కొనసాగిన సమయంలో అందించిన సహకారానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ధన్యవాదాలతో సరిపెట్టారు తప్ప ప్రజల మనోభావాలను గౌరవించే విధంగా ఎక్కడా ప్రస్తావించలేదని మాజీ మంత్రి సుజనా చౌదరి తన రాజీనామా లేఖలో ప్రజల మనోభావాలకు అనుగుణంగా రాజీనామా చేస్తున్నానని తెలిపారు దీనిని బట్టి అశోక్ గజపతిరాజు నైజం బయటపడిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ ఎన్‌డిఎలో కొనసాగడం ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని మేధావులు, ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎస్‌వివి రాజేష్, నగర పాలక అధ్యక్షులు ఆశపు వేణు, మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, మామిడి అప్పలనాయుడు, బొద్దాన అప్పారావు, సంగంరెడ్డి బంగారునాయుడు, బాలబ్రహ్మారెడ్డి, అల్లు చాణక్య, రెడ్డి గురుమూర్తి, తాట్రాజు కృష్ణ, బోడశింగి ఈశ్వరరావు, సత్తరపు శంకర్రావు, పట్నాన పైడిరాజు, సుంకరి బాబు, కనకల కృష్ణ, మజ్జి త్రినాథ్, నామాల సర్వేశ్వరరావు, గాదరి మురళి, తాడ్డి సురేష్, కొసర నారాయణరావు, పండు, ఫణిరాజశేఖర్, చిన్న రవితేజ, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం పెరగాలి

విజయనగరం : ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం పెరగాలని ప్రేమ సమాజం అధ్యక్షుడు డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి పేర్కొన్నారు. గత రెండు రోజులుగా పట్టణంలో జరుగుతున్న పల్స్‌పోలియో కార్యక్రమానికి సోమవారం 300 పులిహోర ప్యాకెట్లను అందజేశారు. వైద్య సిబ్బందికి ఆయా కేంద్రాలకు ఈ ప్యాకెట్లును ప్రేమ సమాజంలో తయారుచేసి ఉచితంగా సరఫరా చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ హుద్‌హుద్ తుఫాన్ సమయంలో పట్టణ ప్రజలకు ప్రేమ సమాజం ఎంతో సహాయం అందించిందన్నారు. ఏటా వేసవిలో పట్టణ ప్రజలు దాహర్తిని తీర్చడంలో ప్రేమ సమాజం ముందుంటుందన్నారు. గజపతులు ఆశయాన్ని నెరవేర్చడమే ప్రేమ సమాజం ఆశయమన్నారు. విజయసెంటినియల్ లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎం.నరసింహరావు ఈ పులిహోరా ప్యాకెట్లను పల్స్‌పోలియో వైద్య సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వంశీ, కోశాధికారి ఎ.బసవమూర్తి, ప్రేమ సమాజం కార్యదర్శి పెద్దింటి అ ప్పారావు, ప్రేమ సమాజం సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవీ క్లబ్‌కు ఉత్తమ క్లబ్ అవార్డు

విజయనగరం : స్థానిక వాసవీక్లబ్‌కు ఈ ఏడాది ఉత్తమ క్లబ్ అవార్డు లభించిందని క్లబ్ ప్రస్తుత జోనల్ చైర్మన్ ఎ.నరసింగరావు తెలిపారు. స్థానిక ఉల్లివీధిలో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన క్లబ్ ప్రతినిధులు సమావేశంలో ఆయన క్లబ్ సాధించిన అవార్డును ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18 సంవత్సరానికి సంబంధించి క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ సేవా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ఈ అవార్డు లభించిందన్నారు. వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ, కోట సత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహణ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్స్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడం, క్లబ్ గవర్నర్, అంతర్జాతీయ అధ్యక్షుని పర్యటన సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టినందుకు ఉత్తమ అధ్యక్షుడు, ఉత్తమక్లబ్ అవార్డులు వాసవీక్లబ్‌కు లభించాయన్నారు.

ఈ సమావేశంలో క్లబ్ ప్రతినిధులు కెఎస్ఎన్ మూర్తి, ఎంసిహెచ్ గుప్త పాల్గొన్నారు.

# కన్నుల పండువగా నృత్యోత్సవం

విజయనగరం : ఎలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన నృత్యోత్సవం కన్నులపండువగా సాగింది. మానస నృత్య దర్శకత్వంలో సాయి లలితా నృత్యకళానికేతన్, బెల్లాన రాజు నృత్య దర్శకత్వంలో లయ లాస్య డాన్స్ స్కూల్ విద్యార్థులు, మంజూష నృత్యదర్శకత్వంలో విద్యార్థులు, సత్యా విద్యాసంస్థలకు చెందిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలతో పాటు ప్రముఖ నర్తకీమణి కుసుమిత నృత్యప్రదర్శన అందరినీ అలరించింది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

### బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్తలు సనపల చంద్రమౌళి, పసుపులేటి ఉషాకిరణ్**


పార్టీ జెండాను అవిష్కారిస్తున్న సనపల చంద్రమౌళి

మాధవధార : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్తలు సనపల చంద్రమౌళి, పసుపులేటి ఉషాకిరణ్ అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 8వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా 39వ వార్డు మాధవధార ఉడాకాలనిలో గల అటోస్టాండ్ వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను అవిష్కారించారు. ఈ సందర్భంగా సనపల చంద్రమౌళి మాట్లాడుతూ పార్టీ అవిర్భావం నుండి పేద పక్షాను పార్టీ నిలబడు తుందని అన్నారు. అదేవిదంగా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన కార్యకర్తలకు, నాయకులుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా, ప్యాకేజి విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హెూదా ఇచ్చేంతవరకు ఈ పోరు అగదని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు అవలంబిస్తున్న తప్పుడు విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, సిటి ప్రచార కమిటి అధ్యక్షులు బర్కత్ అలీ, రాష్ట్ర యువజన కార్యదర్శి అళ్ళ శివగణేష్, పైడి శ్రీనివాసరావు, పైడి ప్రతాప్, ఉత్తర నియోజక వర్గం వివిద వార్డుల అధ్యక్షులు కటూమూరి సతిష్, బొడ్డేటి నాగు, సారిపల్లి గోవింద్, హేమంత్, ముత్యం సూర్యారావు, 39వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పప్పల సునీత, పైడి కృష్ణరావు, బగాది బాలకృష్ణ, సరస్వతి, సోని, రూపా, చిన్నంనాయుడు, టి. వెంకట కనకరాజు, శరత్, పూజారి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని తట్టుకోలేకే ఎమ్మెల్యే గణబాబు పై ఆరోపణలు...

### టీడీపి 43వవార్డు అధ్యక్షుడు శరగడం శేఖర్

విశాఖపట్నం : పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధిని తట్టుకోలేకే పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పై వైసిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయ కర్త మళ్ల విజయ ప్రసాద్ నిరాధారణమైన ఆరోపణలు చేస్తుంటారని టీడీపి 43 వ వార్డు అద్యక్షుడు శరగడం రాజశేఖర్ మండి పడ్డారు. ఈమేరకు మళ్ల చేసిన ఆరోపణలు ఖండిస్తూ ఆర్పీ .పేట వద్ద సోమవారం ఉదయం అందోళన చేపట్టరూ ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ నియోజక వర్గంలో వార్డు ల వారిగా అబివృద్ధి చేసిన తమ నాయకుడిపై ఆరోపణలను చేస్తే సహించేది లేదన్నారు. అవినీతి పరులే ఇంటువంటి అవినీతి ఆరోపణలు గుపిస్తా రన్నారు. నియోజకవర్గంలో ఇల్లు లేనివారికి ఇల్లు నిర్మించడమే కాకుండా పట్టాలు లేనివారి పట్టాలు ఇవ్వడం జరిగిందని , 3 కోట్ల వ్యయంతో కంచరపాలెం రేల్వే ట్రాక్ వద్ద అండర్ పాత్ వే నిర్మించారని అదేవిదంగా ఏ నాయకుడు చేయలేని విదంగా ఎన్ .ఏడీ కూడలి వద్ద బిర్జ నిర్మించే విదంగా కృషి చేశారని గుర్తు చేశారు. తమ నయకుడిపై ఆరోపణలు చేసిన మళ్ల విజయ ప్రసాద్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు . అంతకుముందు గణబాబు ప్లేక్షి వద్ద క్షిరబి షేకం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపి అర్బన్ జిల్లా కార్యదర్శి మళ్ల శంకర్రావు, బి.సి. సెల్ కార్యదర్శి సూరి శెట్టి నాగభూషణ్, టీడీపి యువత నాయకులు అఖిల్, వార్డు మహిళా అధ్యక్షరాలు కాండ్రేగుల లావణ్య స్థానిక మహిళల టీడీపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీకోసం (ప్రజావాణి 297 దరఖాస్తులు)



విశాఖపట్నం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం(ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. సోమవారం మీ కోసం కార్యక్రమానికి 297 దర ఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజన, జెసి-2 డా.సిరి, జిల్లా రెవెన్యూ అధికారి సి.చంద్రశేఖరరెడ్డి, మీ కోసం కార్యక్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. గృహాలు, రేషన్‌కార్డులు, భూమి వివాదాలు, పింఛన్ల మంజూరు, ఇతర సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను సమర్పించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాన్ ఫైనాన్షియల్ గ్రీవియన్సుకు సంబంధించి ఏరోజుకారోజు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మార్చి ఆర్థిక సంవత్సరాంతం వలన ఎటువంటి బిల్లులనైనా సరే మార్చి 20వతేదీ లోపల ట్రజరీకి సమర్పించాలన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్‌కు 20 ఫోన్‌కాల్స్**

డయలఎ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం 20 ఫోన్‌కాల్స్ ద్వారా బాధి తులు తమ వినతులను విన్నవించు కున్నారు. జాయింట్ కలెక్టర్-2 డా.సిరి ఫోన్ కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసు కున్నారు. సంబంధిత శాఖల అధికారులను వారి సమ స్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సి.చంద్రశేఖరరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్సార్‌సీపీ 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం : తగరపువలస వైఎస్సార్ సీపీ 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తగరపువలస పార్టీ కార్యాలయంలోవైఎస్సార్ సిపి నాయకులు అక్కరమాని వెంకటరావు ఆధ్వర్యంలోను, భీమునిపట్నం లోనూ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అక్కరమాని వెంకటరావు ముందు గా దివంగత నేత రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మహానాయకుడు రాజశేఖర్ రెడ్డి మృతి చెందడంతో ఆమహనీయుని ఆశయాలు నెరవేర్చడానిక పుట్టిన పార్టీ వైఎస్సార్ సిపి అని తెలిపారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి పేదలకోసం ఎన్నో కార్యక్రమాలు చేసారని,అతని వారసత్వం పునికిపుచ్చుకున్న జగన్మోహన్ రెడ్డి కూడా తండ్రికి తగ్గతనయుడిగా పేరొందినట్లు తెలిపారు. ప్రతిపక్ష నేత గా నిరంతరం అధికార పార్టీ పై పోరాటం చేస్తున్నారని చెప్పారు.రాజన్న పాలనను ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యం తో ఆయన పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. వచ్చే ఏడాది వైఎస్సార్ సిపి 9వ ఆవిర్భావ దినోత్సవానికి జగనన్నే సిఎం అనీ జోస్యం చెప్పారు.

ఆయన ప్రజలకోసం నిరంతరం కృషి చేస్తున్నట్లే వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు ఇప్పటి నుంచే ఆయన గెలుపొందడానికి కృషి చేయాలని ఆయన చెప్పారు.

ఈ ర్యాలీ పార్టీ ఆఫీసునుండి బయలుదేరి చిల్లపేట, బ్యాంక్ కాలనీ, చిన్నబజార్ మీదుగా వెళ్లి భీమిలి లో వై.ఎస్.ఆర్.విగ్రహానికి పూలమాలలు వేసి గంటస్తంభం మీదుగా వెళ్లి గవర్నమెంట్ హాస్పటల్‌లో రోగులకు రొట్టెలు, పాలు పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రదా నకార్యదర్శిలు. జీరు వెంకటరెడ్డి, అల్లిపిల్లి నర్సింగరావు,జిల్లా నాయకులు ఉప్పాడ నాగేశ్వరరావు, కుంచపు శివరామకృష్ణ, జీరు సుజాత, మరుపల్లి రాము,వాసుపల్లి కొండబాబు, వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు,, గరికిన వెంకట్, రామకృష్ణ, ,అరెమ్మ,రవనమ్మ,వార్డు ప్రెసిడెంట్లు వెంపాడ. రమణారెడ్డి, గండ్రేడ్డి. ఈశ్వర్రావు, కాసారపు .పెద్దఎల్లాజి, రామ సురప్పడు, దుంప సాయిరెడ్డి,దుక్క కృష్ణ,కొత్తయ్యరెడ్డి,జీరు వేణుగోపాలరెడ్డి చిల్ల రంగారెడ్డి,చిల్ల సూరినారాయన రెడ్డి,జగ్గారావు ,ఎల్లాజి,కొయ్యి రాంబాబు,పాల్గొన్నారు.

### వైకాపా సిద్ధాంతాలను

## ప్రజలల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళాలి

### వైకాపా 40వవార్డు అద్యక్షుడు గజ్జు వెంకటరెడ్డి

మర్రిపాలెం : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి విస్తృతంగ తీసుకు వెళ్లాలని వైకాపా 40 వ వార్డు అద్యక్షుడు గజ్జు వెంకట రెడ్డి అన్నారు . ఈమేరకు వై .యస్ .ఆర్ కాంగ్రెస్ పార్టీ 8 వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని 40 వ వార్డు పరిది మర్రిపాలెం మహరాణి వీదిలో పార్టీ జండాను సోమవారం ఉదయం ఆయన అవిష్కరించారు . ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ దివంగత నేత వై .యస్ .రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు మరువలేనివన్నారు . ఆయన ప్రవేశ పెట్టిన పథకాలను ప్రస్తుత టీడీపి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేస్తున్నాయన్నారు . రాజన్న అడుగుజాడల్లో నడుస్తున్న వై .ఎస్ .జగన్ ను ముఖ్యమంత్రిని చేసేంతవరకు ప్రతి కార్య కర్త ఒక సైనికుడిలా కష్టపడాలని రాజన్న ఆశయ సాధనకు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైకాపా వార్డు మైనారిటీ నాయకులు షేక్ బాబ్జి, యువత అద్యక్షులు సత్య, మహిళా అద్యక్షురాలు సుశీల, ఆదిలక్ష్మీ, విజయ్, నాగరాజు, శాస్త్రి స్థానికులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ఎలయన్స్‌క్లబ్

**ఎలయన్స్‌క్లబ్ అంతర్జాతీయ వ్యవస్థాపకులు సతీష్ లఖోటియా**



విజయనగరం : భారతీయుల సంస్కృతీ సంప్రదాయాలకు ఔన్నత్యానికి ప్రతీక ఎలయన్స్‌క్లబ్ అని వ్యవస్థాపకులు, కలకత్తాకు చెందిన సతీష్ లఖోటియా అన్నారు. సోమవారం ఉదయం ఎలయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్-105 నూతన కేబినెట్ ప్రమాణ స్వీకార సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సేవ చేయాలనుకునే వారికి ఎలయన్స్ క్లబ్ గొప్ప వేదిక అని, సాటి వారిని ఆదుకోవడంలో ఉండే సంతృప్తి పంచభక్ష్య పరమాన్నములు తినడంలో కూడా ఉండదని అన్నారు. 2018 సంవత్సరానికి గాను గవర్నర్‌గా సముద్రాల గురుప్రసాద్, వైస్ గవర్నర్‌గా గురాన అయ్యలు, కేబినెట్ సెక్రటరీగా పిన్నింటి సూర్యనారాయణ, మహిళా ఛైర్‌పర్సన్‌గా కె.విమలారాణి, మెర్లో ఛైర్‌పర్సన్‌గా పిన్నింటి కళావతి, జోన్ ఛైర్‌పర్సన్‌గా గోటేటి హిమబిందులచే ప్రమాణ స్వీకారం చేయించారు. వనితా క్లబ్‌కు ఎం.సుభద్రాదేవి, వివేకానంద క్లబ్‌కు డాక్టర్ పెన్నేటి స్వప్నహైందవి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసారు. క్లబ్ అంతర్జాతీయ 2వ వైస్ ప్రెసిడెంట్ వివిఎస్ ఎస్.శర్మ మాట్లాడుతూ యూత్ క్లబ్‌లను స్థాపించడం ద్వారా యువతలో గల శక్తిసామర్థ్యాలను వెలికి తేవచ్చునని అన్నారు. ఎన్‌సిసిలో కృషి చేసిన 100 మంది కేడెట్లుకు ఈ సందర్భంగా క్లబ్ అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు పాలపర్తి సుబ్బారావు, అంతర్జాతీయ డైరక్టర్ చక్రధరరావు అందజేశారు.

## ఘనంగా నూకాలమ్మవారి పొలిమేర



భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత నూకాలమ్మ వారి పొలిమెర కార్యక్రమం ఈ రోజు తెల్లవారి 5.30కి పాత బస్టాండ వద్ద వున్న చదును పట్టు దగ్గర బయలుదేరి చిన్నబజార్, బ్యాంకు కాలనీ.కుమ్మరిపాలెం మీదుగా బయలుదేరి చిన్న బజార్ లో కర్రోతు రమణబాబు ఇంటి వద్ద పూజలు నిర్వహించి.సాయంత్రం ఐదు గంటలకు మేళ తాళాలు, దాసరికాలు,చెక్క బజన, కోలాటాలతో గరడిలతో అమ్మవారిని గ్రామ పొలిమేరల్లో ఊరే గిస్తూ రాత్రి 9 గంటలకు చదును దగ్గరకి తీసుకొని వస్తారని ఈ పొలిమేర కార్యక్రమం కు ఆలయ దర్శకర్త ల మండలి అధ్య క్ష్యులు కాసారపు.నాగరాజు, ఆలయ పూజారులు చౌదరి.సత్యరాజు, చౌదరి నాగ వెంకటేష్, ఉత్సవ కమిటీ అద్యక్షులు వాసుపల్లి. కొండబాబు, ప్రధాన కార్యదర్శి గిడుతూరి.శ్రీనివాసరావు ,కోశాధికారి పలుకూరి.శ్రీనివాసరావు, అర్గ నైజింగ్ సెక్రటరి, గాడు అప్పలనాయుడు (ఆనంద్), కో ఆర్డినేటర్ , కాసరపు.పెద్ద ఎల్లాజీ, మైలపల్లి.లక్ష్మణరావు,ముత్యాలరావు,పి.యోగి ,కర్రోతు రమణబాబు,నరసింగరావు , అమ్మ వారి భక్తులు ఉత్సవ కమిటీ సభ్యులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

### నేడు సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల ఛలో విజయవాడ

రోలుగుంట : సర్వశిక్షా అభియాన్‌లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ఈ నెల 13వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఎస్ఎలో ఏళ్ల తరబడి ఔట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న వారికి పర్మినెంట్ ఉద్యోగులతో సమా నంగా వేతనం, సమాన హోదా కల్పించాలన్నారు. అలాగే పిఎఫ్, ఈపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# నూకాలమ్మ ఉత్సవాలు

పెద్దాపురం: పెద్దాపురం మండలం కాండ్రతోట గ్రామంలో గల నూకాలమ్మ జాతర ఉత్సవాలు పోస్టరు హోంమంత్రి చినరాజప్ప ఆవిష్కరించారు. ఈనెల 16నుండి ప్రారంభంకానున్న ఈ ఉత్సవాలు సందర్భంగా పలు అంశాలను ఇఓ పులి నారాయణమూర్తి మంత్రి చినరాజప్పకు వివరించారు. అమ్మవారి ఉత్సవాలు ఆహ్వాన పత్రికను హోంమంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గెడా డైరక్టర్ ఎలిశెట్టి నాని, జెడ్పీటీసీ సుందరపల్లి శివనాగరాజు, పాలకుర్తి శీనుబాబు, తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గవరసాని రాజశేఖర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దాపురం : ప్రభుత్వం కల్పించిన ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు సుందర పల్లి శివనాగరాజు కోరారు. కట్టమూరు గ్రామంలో ఏపి ఓ.ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఉపాధి గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులకు సంబంధించిన వివరాలను కూలీలు అడిగి తెలుసుకుని ఉపాధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ అడపా గంగాధర్, గుత్తుల సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ అవిర్భావదినోత్సవ మహసభను

## విజయవంతం చేయండి

### కార్యకర్తలకు సర్వసిద్ధి సన్యాశిరాజు పిలుపు

పరవాడ: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ మహాసభ మార్చి 14 వ తేదీన 3 గం.లకు జరుగుతుందని లంకెలపాలెం జనసేన సేవాధళ్ సభ్యులుసర్వసిద్ది సన్యాశిరాజు అన్నారు. అయన సోమవారము తనస్వగ్రహంలో విజయభానుప్రతినిదితో మాట్లా డుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విజయ వాడ, గుంటూరు మధ్య గల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా జరిగే ఆవిర్భావ మహా సభకు లంకెలపాలెంనుండి జనసేన పార్టీ కార్యకర్తలు లక్ష లాధిగా పాల్గొని విజయంతం చేయాలని అయన కోరారు.

### నర్సీపట్నంలో

## వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


నర్సీపట్నంలో వైయస్సార్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నర్సీపట్నం : నర్సీపట్నంలో వైసిపి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. వైసిపి నర్సీపట్నం నియోజకవర్గ కోఆర్డినేటర్ గణేష్ తహసీల్దార్ కార్యాలయం వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి ఏడు సంవత్సరాలు పూర్తయి ఎనిమిదో సంవత్సరంలోకి అడుగుపెడు తుందన్నారు. రానున్న రోజుల్లో వైసిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపల్ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్ తమరాన అప్పలనాయుడు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్‌సీపీ 8వ

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బొబ్బిలి : పట్టణంలో వైఎస్సాఆర్‌సీపీ 8వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త డా.పోల అజయ్ ఆధ్వర్యంలో జరిగింది. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్సాఆర్ చిత్రపటానికి పోలఅజయ్, మాజీ ఎమ్మెల్సీ వాసిరెడ్డ రాంబాబు, ఇంటి గోపాలరావు, సావుకృష్ణమూర్తి, డాక్టర్ వెంకగళ నారాయణరావు తదితరులు పాల్గొని వైఎస్సాఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రతిపక్షనేత వైఎస్ జగన్ అనునిత్యం ప్రజల తరపున ఉద్యమబాట పట్టారన్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు సాగుతూనే ఉన్నట్లు ఇక ప్రత్యేక హెూదా, రైల్వేజోన్, ఆది నుంచి పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే అది ఒక్క వైఎస్ జగన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

కొయ్యూరు : మర్రివాడ పంచాయతీ దొడ్డవరం సమీపంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై కొయ్యూరు పోలీసులు దాడి చేశారు. రుక్మంగధరావు ఆధ్వర్యంలో ఏపిఎస్పీ పోలీసులు కలిసి దాడిని నిర్వహించారు. పేకాట ఆడుతోన్న ఆరుగురిని అరెస్టు చేశామని కొయ్యూరు ఎస్సై రుక్మంగధరావు తెలిపారు. వారి నుంచి రూ.1110 నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏస వారిచే
ఎన్.ఏ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

## సింహాచలం పుష్కరిణిసత్రంలో
# విలంబి నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మి నరసింహ స్వామి వారి సత్రంలో సోమవారం విలంబి నామసంవత్సర పంచాగాన్ని ఆవిష్కరించారు. తెన్నేటి శ్రీనివాసశర్మ రచించినటువంటి 2018 - 19 విలంబి నామసంవత్సర పంచాంగమును శ్రీ టి పి రాజగోపాలచార్యులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమునకు సింహాచలం దేవస్థానం

ఈ ఓ కె . రాంచంద్రమోహన్ ముఖ్య అతిధి గా హాజరుకాగా వీరితో పాటుగా పండితులు మంథా కాళిదాస్, వడ్లమాని వెంకటేశ్వర శర్మ , ఆంజనేయశర్మ, రామకృష్ణ శర్మ వేదికను పంచుకోగ . ఈ ఓ రామచంద్రమోహన్ జ్యోతిప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు అనంతరం విలంబి నామసంవత్సర పంచాంగమును ఆవిష్కరించి పండితులకు అందజేశారు అనంతరం పండితుల పంచాంగం రచన చేసిన తెన్నేటి శ్రీనివాసశర్మ ను శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా అనేక మంది అర్చకస్వాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# పానేటి కాలువకు మోక్షం

తాళ్లరేవు : నీలపల్లి పంచాయితీ పరిధిలో నీటి ఎద్దడిని పరిష్కరించేందుకు 40 ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న 12 ఎకరాల సాగునీటి కాలువకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. కాలవలోని పేరుకుపోయిన మట్టిని, వ్యర్థాలను ప్రొక్లెయిన్ సహాయంతో కాలువ మరమ్మతు పనులకు అధికారులు స్వీకారం చుట్టారు. సర్పంచ్ మల్లేశ్వరి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రక్షిత మంచినీటి చెరువులు లేక తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు వివరించామని ఆయన ఆదేశాల మేరకు పానేటి కాలువ మరమ్మతు పనులు మొదలు పెట్టామని సర్పంచ్ మల్లేశ్వరి అన్నారు. ఇందులో 4 ఎకరాలలో రక్షిత మంచినీటి చెరువును తవ్వుతున్నామన్నారు. వేసవిలో తాగునీరు ఎద్దడి రాకుండా యుద్ధ ప్రాతిపదిక చెరువును ఆధునీకరిస్తున్నామన్నారు.

# అయ్యన్న నగర్‌లో దుర్గంధం వ్యాప్తి

యానాం : అయ్యన్న నగర్‌లోని ప్రధాన డ్రైనేజి మార్గంలో వ్యర్థాలు పేరుకుపోయి దర్గంధం వెదజల్లుతోందని ఆ గ్రామానికి చెందిన ఆకుల జనార్ధన్ ఆరోపించారు. సుమారు ఆరు నెలల నుంచి ఈ డ్రైనేజి మార్గాన్ని శుభ్రం చేయకపోవడం వలన వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు విపరీతంగా పుట్టుకువస్తున్నాయని, దీని వలన అంటురోగాలు గ్రామాలలో ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మునిసిపాలిటీ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు.

ఈ కాలువను ఆనుకుని ప్రభుత్వ కమ్యూనిటీ హాలు, ఓ దుకాణం, వందలాది కుటుంబాలు నివసిస్తున్నాయన్నారు. ఈ దర్గంధం వలన అనేక ఇబ్బందులకు గురౌతున్నామని ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

# విష్ణు సహస్ర నామంతో విశ్వశాంతి



విశాఖపట్నం : శ్రీ విష్ణు సహస్రనామ సంకీర్తన సత్సగము వారి ఆధ్వర్యంలో మాధవధార వుడా కమ్యూనిటీ హాల్‌లో లోక కళ్యాణార్థము విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ మంగళధ్వని వేదమంత్ర పఠనంతో జ్యోతిని వెలిగించి అశేష భక్తజన సందోహం మధ్య "నక్షత్ర మాల" పేరిట 27 సార్లు సామూహికంగా శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం వేయిమంది భక్తులతో నిర్వహించడమైనది.

భక్తులందరు సామూహికంగా శ్రీ విష్ణు సహస్ర నామాలను పఠించగా వేదపఠనంలా కొనసాగింది. తదుపరి బ్రహ్మశ్రీ ఆకొండి సూర్యనారాయణ శాస్త్రి పి.ఎస్.వి. శ్రీనివాస్‌ల సారథ్యంలో ఆధ్యాత్మిక సభ జరిగింది. ఈ సభలో ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబదాస్, ఇస్కాన్ మాతాజీ నితాయిసేవినీ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టపల్లి హనుమంతరావు, శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు, డా॥ వి.వి.రంగనాథం, వై.కృష్ణమూర్తి, పి.జగన్మోహన్‌రావులు పాల్గొని శ్రీ విష్ణు సహస్రనామాల యొక్క విశిష్టతను, వైభవాన్ని తమ ప్రసంగంలో తెలిపారు. అనంతరం అతిథులను సంస్థ తరపున ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అఖండ శ్రీ విష్ణు సహస్రనామ పారాయణంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేయ డమైనది.

కార్యక్రమ నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణ సాయంత్రం 6 గంటలకు ఆధ్యాత్మిక సభతో ముగిసింది.

## శాటిలైట్ టౌన్‌షిప్ పేరుతో
# రైతులకు నష్టం చేసే భూసేకరణను నిలుపుదల చేయాలి

విశాఖపట్నం : విశాఖ జిల్లా సబ్బవరం, గాజువాక, పరవాడ మండలాలకు చెందిన 700 ఎకరాల సన్న, చిన్నకారు రైతుల భూములను శాటిలైట్ టౌన్‌షిప్ పేరుతో భూసేకరణ చేయడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

విశాఖపట్నంలో ల్యాండ్ పూలింగ్ పేరుతో వేలాది ఎకరాలు అసైన్డ్ భూములను సేకరిస్తున్నారు. వుడా కూడా ఆ భూములను అభివృద్ధి చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది. భూ బాధితులెవ్వరికీ న్యాయం చేయడంలేదు. నేడు గాజువాకలోని అంగనంపూడి, సబ్బవరం మండలం నంగినారుపాడు, గంగవరం, పెద్దముషిడివాడ, పరవాడ మండలం ఇ.మర్రిపాలెం ప్రాంతాల్లో సుమారుగా 700 ఎకరాల భూమిని బలవంతంగా ప్రభుత్వం రైతుల నుండి లాక్కొనే ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికే గంగవరంలో స్థానిక ఎమ్మెల్యే గ్రామసభ నిర్వహిస్తే ప్రజలందరూ ఏకపక్షంగా భూములివ్వమని తెలియజేశారు. అయినప్పటికీ ప్రభుత్వం తన చర్యలను కొనసాగిస్తుంది. భూసేకరణ చేస్తున్న ప్రాంతంలో



ఎకరాకు రూ.6లక్షలు ఇస్తామని ఎరజూపుతుంది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం అక్కడున్న మార్కెట్ ధరకు మూడు రెట్లు అధనంగా ఇవ్వాలి. అంటే ఒక్కొక్క ఎకరాకు మూడుకోట్లు రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి. ఇది జాతీయ రహదార్లకు అనుకొని వున్న భూమి. భవిష్యత్‌లో విలువైన భూమిగా మారబోతుంది. ఇంత విలువ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం టౌన్‌షిప్‌ల పేరుతో, పిపిపి పేరుతో, ప్రైవేట్ వారికి అప్పగించడానికి ప్రయత్నించడం దుర్మార్గం.

ఈ ప్రాజెక్టు నివేదిక ప్రకారం 150 ఎకరాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్, మరో 400 ఎకరాల్లో 25వేల గృహాలు నిర్మాణం చేయాలని సన్నాహాలు చేస్తున్నారు. ఇవి కూడా పిపిపి పేరుతో ప్రైవేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు. విశాఖ నగర ప్రజలకు అవసరమైన కాయగూరలు కూడా ఈ ప్రాంతం నుండే వస్తున్నాయి. 2019లో జరిగే ఎన్నికల్లో లబ్ధిపొందడానికి ఏదొకటి శంకుస్థాపన చేసి ప్రజలను మభ్యపెట్టి పబ్బంగడపాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుంది. ఇప్పటికే విశాఖలో భూములన్ని ప్రైవేట్ కంపెనీలకు దారాధత్తం చేస్తున్నారు. ప్రజల అభిప్రాయలను భేకాతరు చేస్తూ తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం అత్యంత దుర్మార్గం. ఇప్పుడు ఈ భూములను కూడా ధారదత్తం చేయాలనే చూస్తే ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొనవలసి వుంటుందని హెచ్చరిస్తున్నాం.

## శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో
# ఘనంగా ఉత్సవ వేడుకలు

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక శ్రీ సత్యసాయి విద్యావిహార్ స్కూల్ నందు వార్షికోత్సవాలను ఉత్సవ్2018 పేరిట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత చదరంగం క్రీడాకారులు అనేక జాతీయ అంతర్జా తీయ చదరంగం కీడలలో భారతదేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన గ్రాండ్ మాష్టారు శ్రీ ధూళిపాళ.బాలచంద్రప్రసాద్ గారు,శంఖవరం మండలం విద్యాశాఖ అధికారి శ్రీ యస్.వి.రమణ గారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.వివిధ రకాల విద్యుత్ దిపాలతో సుందరముగా అలంకరించబడ్డ సభా వేదిక నిండా విద్యార్థులును, తల్లిదండ్రులును ఉద్దేశించి అతిధులు ప్రసంగించారు. నవభారత నిర్మాణం, నవ్యాంధ్రప్రదేశ్ సాధనలో విద్యార్థులు పాత్ర వ్యక్తిగత వికాసం, క్రమశిక్షణ తదితర అంశాలలో విద్యార్థులుకు పలు సుచనలు చేసారు. విద్యార్థులను ఒత్తిడికి గురి కాకుండా చేయడంపై తల్లిదండ్రులు పాత్రపై ఎమ్ఇవో శ్రీ రమణ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.హరిప్రసాద్,హెచ్ ఎమ్ పి.సూరిబాబు,వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్ రావు,ఇతర అధ్యాపక బృందం,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహుతులను అలరించాయి.

# 4 ఏళ్లుగా రాష్ట్రానికి బిజేపి చేసింది ఏమీలేదు
## రూరల్ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ద ధ్వజం

అనకాపల్లి : 4 ఏళ్లుగా బిజేపి వల్ల రాష్ట్రానికి ఒనగూడిన అదనపు ప్రయోజనాలు ఏమి లేవని తెలుగుదేశం పార్టీ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు ద్వజమెత్తారు. మిత్ర ధర్మాన్ని పాటించక పోవడం వల్లే తెలుగుదేశం పార్టీకి చెందిన కేంద్ర మంత్రులచే ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు రాజీనామా చేసారు. మంత్రుల రాజీనామాకు ఈ సందర్భంగా సంఘీభావం ప్రకటించారు. 4 ఏళ్లుగా ఓర్పుగా ఎదురు చూసినా విభజన హామీలు నెరవర్చేటంలో విఫలమయ్యారన్నారు. వైసిపి నాయకులు జన్మోహన్‌రెడ్డితో జతకట్టేందుకే టీడీపీ ని చిన్నచూపు చూసిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా చంద్రబాబు తీసుకున్న నిర్ణయం పట్ల పార్టీ యావత్తు హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో బిజేపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిపై 11 కేసులున్నాయని అన్నింటిలో ఎ.1 ముద్దాయిగా ఉన్న వ్యక్తిని ప్రోత్సాహించి, లబ్దిపొందాలని చూస్తున్న బిజేపికి భంగపాటు తప్పదన్నారు. రాన్నున్న కాలంలో ప్రత్యేక హెూదా... విభజన హమీల అమలకై తెలుగుదేశం పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. హామీలు నేరవేర్చడంలో గాని.... నిధులు మంజూరులో గాని, బిజేపి చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. బిజేపి, వైఎస్ఆర్‌సిపి ఆడుతున్న డ్రామాలను ప్రజలకు వివరిస్తామన్నారు. జిల్లాలోని వైసిపి, బిజేపి నాయకులు టీడీపీని, చంద్రబాబునాయుడుపై చేస్తున్న విమర్శనలు ఆపాలన్నారు. ఉనికి చాటుకునేందుకే అవాక్కులు, చావాక్కులు పేలితే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

బిజేపి చేస్తున్న తప్పుడు ప్రచారంపై బహింగ చర్చకు సిద్దమని ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబుచేస్తున్న అవిరామ కృషి విస్మరించలేదని అన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, వారు విజ్ఞులని తగిన సమయంలో ఎలా స్పందించాలో వారికి తెలుసునని అన్నారు. వైఎస్ఆర్‌సిపి ఎంపీలచే రాజీనామా అంటూ డ్రామాలు ఆడుతున్నారని ద్వజమెత్తారు.

బయటకి చెప్పేది ఒకటి, చేసేది ఇంకొకటి అంటూ వైఎస్ఆర్‌సిపి నాయకులపై మండిపడ్డారు. టీడీపీ ఎంపీలు చేస్తున్న నిర్మాణాత్మక పోరాటాన్ని చూసి నేర్చుకోవాలన్నారు.

మంత్రులు రాజీనామాకు స్పందించకపోతే ఎన్‌డిఎ నుండి టీడీపీ బయటకి రావడానికి సిద్దపడిన సంగతిని గుర్తుకుతెచ్చుకోవాలన్నారు. రాజకీయ లబ్దికన్నా, రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్న సంగతి చంద్రబాబునాయుడుని చూసి నేర్చుకోవాలన్నారు.

## నవోదయ క్రీడా మైదానంలో ఆరు కోట్లతో
# సింథటిక్ రన్నింగ్ ట్రాక్
## మంత్రి మల్లాడి

యానాం : క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా నవోదయ క్రీడామైదానంలో కేంద్ర నిధులు ఆరు కోట్లతో సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ సంస్థ జవహర్ నవోదయ విద్యాలయానికి 15 వేల రూపాయలు విలువైన శానిటరీ నాప్‌కిన్ ఇన్సులేటర్‌ను స్థానిక కోనా లక్ష్మి బృందం అందించారు. నవోదయలో చదువుకుంటున్న విద్యార్థులకు శానిటరీ నాప్‌కిన్‌లు ఇచ్చే పథకాన్ని మంత్రి మల్లాడి ప్రారంభించారు. కోనా లక్ష్మి ప్రసన్న అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ బృందంలో సభ్యురాలిగా ఉండి తాను చదివిన విద్యా సంస్థకు సహాయం చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. బొటానికల్ గార్డెన్‌లో త్వరలో లేజర్ షో ప్రారంభం కానున్నదన్నారు. విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకుని ముందుకు సాగాలన్నారు. విద్యలో వెనుకడుగు వేయకుండా ఉన్నత శిఖరాలనధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రధానాచార్యులు ఎం. అనూరాధ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండబాబులు ప్రసంగించారు.

# వైభవంగా పందిరి రాట మహోత్సవం



రావులపాలెం : కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో మునలి రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్రస్వామి, షిర్డి సాయిబాబా వార్ల ఆలయంలో పందిరి రాట మహోత్సవం నిర్వహించారు. విళంభి నామ సంవత్సర వసంత నవరాత్రి మహోత్సవములు శ్రీరామనవమి పురస్కరించుకొని పందిరి రాట మహోత్సవం ఆలయ అర్చకులు పి. జనార్ధన కేశవ మూర్తి, సుదర్శనం నరసింహాచార్యులు, విష్ణుభట్ల మురళి ల బ్రహ్మత్వంలో ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న కె.వి., మల్లిడి కోటేశ్వరరెడ్డి, ఛాంబర్ అధ్యక్షులు కర్రి సుబ్బారెడ్డి, నందం వీర వెంకట సత్యనారాయణ, బోడా రామారావు, పడాల పెద వెంకటరెడ్డి, కర్రి రెడ్డియ్య, పడాల బులి కొండారెడ్డి, మేడపాటి సూర్యనారాయణరెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రెగ్యూలర్ చేయాలని ఎమ్మెల్యేకు
# ఎన్ఎంఆర్ ఉద్యోగుల వినతి



అన్నవరం... తూ.గో.జిలా ప్రముఖ పుణ్యక్షేత్రములో గత 20 సంవత్సరముల నుండి ఎన్ఎంఆర్ ఉద్యోగులుగా పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేయాలని దేవస్థానంలో పనిచేస్తున్న పలువురు ఎమ్మెల్యేకు విన్నవించారు.వీరందూ స్థానిన టౌన్ అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు, రాజాల. చిట్టిబాబు, బలువు.రాంబాబు, మడ్డు.వీరబా బుల ఆద్వర్యంలో 99మంది ఎన్ఎంఆర్ ఉద్యోగులు ఆదివారము లింగపర్తిలోని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల.సుబ్బారావు స్వగృహమునకు వెళ్ళి వినతి పత్రాన్ని అందజేశారు.వీరంతా గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించామన్నారు.కావున కోర్టు ఆదేశాలు మెరకు మమ్మల్ని రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణలోకి తిసుకొని మాకు తగిన న్యాయాన్ని చేయాలని కోరారు.

# ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



అన్నవరం...తూ.గో.జిల్లా అన్న వరంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం స్థానిక పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ నందు పట్టణ అధ్యక్షుడు రాయవరపు. భాస్కరరావు, ఉపాధ్యక్షుడు తాడి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అవకాశవాద రాజకీయాలు చేస్తూ ఇంకా ప్రజలను మోసము చేస్తున్న పార్టీని భుస్థాపితం చేయాలని మాజీ యంపీపీ శెట్టిబత్తుల.కుమార్ రాజా పిలుపునిచ్చారు. ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కోసం అహర్నిశలు ఉద్యమిస్తున్న వైయస్.జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలంతా టిడిపిని తరిమికొట్టాలని బత్తుల.రవికుమార్,బిఎస్వీ ప్రసాద్,సరమర్ల.మధుబాబు కోరారు.ఈ కార్యక్రమంలో మోషేరావు,బండారు.అర్జునరావు, బొబ్బిలి. వెంకన్న,కొండి.వెంకన్న,గణేశుల.లక్ష్మణ స్వామి, ధారా.వెంకటరమణ, మెరపల.చంద్రరావు, రాయి.శ్రీనివాస్, చిట్రా.చంద్రరావు తదితరులు పాల్గొని వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురష్కరించుకొని కేకును కట్ చేసారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు



రావులపాలెం : నిండుజీవితానికి రెండు పోలియో చుక్కలుతో వెలుగులు నింపవచ్చని రావులపాలెం జడ్పిటిసీ సాకా ప్రసన్న కుమార్ అన్నారు. రావులపాలెం మండలంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధి ఊబలంక గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సాకా ప్రసన్న కుమార్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పసి బిడ్డల నుండి 5 సంవత్సరముల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దాలని అన్నారు. మండలంలోని గోపాలపురం, ఊబలంక పిహెచ్‌సిల పరిధిలో 12 గ్రామాల్లోను ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. ఊబలంక పిహెచ్‌సి పరిధిలో 18 బూత్‌లతో పాటు ఒక మొబైల్ టీమ్‌ల ద్వారా 3082, గోపాలపురం పిహెచ్‌సి పరిధిలో 2446 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు తదితరులు సేవలందించారు.

# 14 మందిపై డ్రంక్ & డ్రైవ్ కేసులు

రావులపాలెం : మండలంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 14 మందిపై రావులపాలెం పోలీసులు కేసులు నమోదు చేసారు. శనివారం అర్ధ రాత్రి రావులపాలెం ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో పోలీసులు రావులపాలెం జాతీయ రహదారిపై మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 14 మందిపై కేసులు నమోదు చేసి వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వారిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా ఒక్కొక్కరికి రూ.2,500/- లు జరిమానా విధించినట్లు ఎస్సై విద్యాసాగర్ తెలిపారు.

# ప్రముఖ నటుడు వంకాయల సత్యనారాయణ మృతి!



తెలుగు చలనచిత్ర పరిశ్రమ సీనియర్ నటుడు వంకాయల సత్యనారాయణ (78) మృతి చెందారు. కొంతకాలంగా శ్వాస సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం కన్నుమూశారు. సత్యనారాయణ 1940వ సంవత్సరం, డిసెంబర్ 28వ తేదీన విశాఖపట్నంలో జన్మించారు. నటన మీద ఆసక్తితో సినిమా రంగంలోకి వచ్చి పలు చిత్రాల్లో క్యారెక్టరు ఆర్టిస్టుగా నటించారు. తన కెరీర్‌లో దాదాపు 180 సినిమాలు, పలు టీవీ సీరియల్స్‌లో నటించారు. బికామ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన వంకాయల.. 1960 ఆగస్టులో షూటింగ్ కాంపిటీషన్‌లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు.

చదువు, ఆటల్లో ప్రతిభ కారణంగా హిందుస్థాన్ షిప్‌యార్డులో మంచి ఉద్యోగం వచ్చినప్పటికీ నటన అంటే ఉన్న ఇష్టంతో సినిమా రంగంవైపు అడుగులేశారు. నీడలేని ఆడది సినిమాతో అరంగేట్రం చేసిన సత్యనారాయణ.. సూత్రధారులు, సీతామహాలక్ష్మి దొంగకోళు ఊరికిచ్చిన మాట, విజేత శ్రీనివాస కల్యాణం లాంటి సినిమాల్లో నటించారు.

# చందనోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- ఏప్రిల్ 18న అంగరంగ వైభవంగా చందనోత్సవ వేడుకలను నిర్వహించాలి
- ప్రొటోకాల్ వివిపిలు, ఇతర వివిపిల విషయంలో అప్రమత్తంగా వుండాలి

భక్తులు సేద తీరేందుకు చలువ పందిళ్లు, త్రాగునీరు, ప్రసాద వితరణ ఏర్పాటు చేయాలి

: జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ఉత్తరాంధ్రా జిల్లాల ప్రజలకే కాకుండా, ఒడిస్సా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల ప్రజలకు ఆరాధ్య దైవం అయిన శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి చందనోత్సవ వేడుకలను ఏప్రిల్ 18న అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సింహాచల దేవస్థానం, దేవాదాయ, పోలీస్, రెవెన్యూ, వైద్య, రవాణా, ఆర్టీసీ తదితర శాఖలతో కలెక్టర్ సమావేశమై చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్ర పండుగగా చందనోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 18వతేదీ తెల్లవారుజామునుండి స్వామివారి నిజరూప దర్శనాన్ని చేసుకోనేందుకు రాష్ట్ర గవర్నర్, పలు శాఖల కేంద్ర, రాష్ట్ర మంత్రులు, శాసన మండలి సభ్యులతో పలు శాఖల ఉన్నతాధికారులు విచ్చేస్తారన్నారు. కొండపైన, దిగువన అన్నిచోట్ల సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, నిరంతరం పరిసి&థతులను పర్యవేక్షిస్తుండాలని పోలీస్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో సింహాచల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి కె.రామచంద్రమోహన్, జివియంసి ఏడిసి మూర్తి, టి.రవికు మారసమూర్తి, రవిబాబు, కె.ప్రభాకరరావు తదితరులతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే వైకాపా ధ్యేయం

విజయనగరం : సంక్షేమ ముఖ్యమంత్రిగా జాతీయ స్థాయిలో పేరొందిన దివంగత డా.రాజశేఖరరెడ్డి ఆశయ సాధన కోసం పుట్టినది వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ అని, ఆ పార్టీ అధినేత వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారని వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్ కొనియాడారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక కొత్తగ్రహారంలోని బి.పి.ఎమ్.ఎమ్. ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సామగ్రి (మెటీరియల్)ను పంపిణీ, ఘోషా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పార్టీ నాయకులు పంపిణీ చేశారు.

ఈసందర్భంగా అవనాపు విజయ్ మాట్లాడుతూ నిరుపేదల విద్యాభివృద్ధికి డా.రాజశేఖర్‌రెడ్డి ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం ద్వారా ఎందరో ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దామని, అలాగే పేదల ప్రాణాలను కాపాడే ఆరోగ్యశ్రీ పథకం ఎందరికో నిండు జీవితం ప్రసాదింప చేశారని అటువంటి రాజశేఖరరెడ్డి వారసునిగా జగన్ మోహన్‌రెడ్డి పేదల కోసం నవరత్నాలు ప్రకటించారని విజయ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. జిల్లాలో వైసిపి సీనియర్ నేత బొత్స సత్యనారాయణ నాయకత్వంలో వైసిపిని అధికారం తీసుకు వద్దామని విజయ్ కోరారు.

SITE FOR SALE

విజయనగరం కాంప్లెక్స్ నుండి 7 కి.మీ. దూరంలో హనుమాన్ నగర్ లేఅవుట్ రోడ్‌లోగల II బిట్, 40 ఫీట్ రోడ్, నార్త్ ఫేసింగ్, 445 చ.గ. గల స్థలం అతి తక్కువ ధరకు అమ్మబడును.

73961 58444
81061 96929

# వచ్చే ఎన్నికల్లో వైకాపా గెలిచి రాజన్న రాజ్యం స్థాపిస్తాం

- టీడీపీ, భాజపా మోసాలు ఎంతవరకో సాగవు- రాజన్న ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటాం
- ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం- వైకాపా నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్





విశాఖపట్నం : కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పిన ఏకైక నాయకుడు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైకాపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మద్దిలపాలెం వద్ద గల పార్టీ కార్యాలయంలో వైకాపా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజన్న రాజ్యం త్వరలోనే రానున్నదని ధీమా వ్యక్తంచేశారు. పేదల సంక్షేమానికి రాజన్న అమలు చేయని సంక్షేమ పథకం లేదని, ఇప్పుడు పచ్చ చొక్కాల నేతలు ఆ పథకాలను అమలు చేయడం తమ గొప్పగా చెప్పుకుంటున్నారని ఆయన విమర్శంచారు.

తొలుత పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైకాపా ముఖ్య నేతలు అందరూ కలిసి ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని చెప్పడానికి జగనన్న చేపడుతున్న ప్రజాసంకల్ప యాత్ర ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర మహిళల అభివృద్ధి కోసం జగన్మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారని అన్నారు. కేంద్ర, ప్రభుత్వ విధానాలతో విసిగి వేసారుతున్న ప్రజలు రానున్న ఎన్నికల్లో వైకాపాకు ఓటు వేసి జగనన్నకు ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు. జగదాంబ దరి గల రాజ శేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి, పతాకావిష్కరణ గావించారు.

ఈ కార్యక్రమంలో తైనాల విజయకుమార్, వంశీకృష్ణ శ్రీనివాస్, సత్తి రామకృష్ణా రెడ్డి, తిప్పల నాగిరెడ్డి, కొండా రాజీవ్ గాంధీ, కొయ్య ప్రసాద రెడ్డి, రెయ్యి వెంకటరమణ, బర్కత్ ఆలీ, ముత్యం సూర్యారావు, పసుపులేటి ఉషాకిరణ్, శశికళ, గరికిన గౌరి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శులు శ్రీదేవి వర్మ, ధనలత, వెంకట లక్ష్మి, సబీరా బేగం, రొంగలి జగన్నాథం, ఫరూక్, కోలా గురువులు తదితరులు పాల్గొన్నారు.





# రానున్న ఎన్నికలలో వైకాపాదే విజయం

పెదగంట్యాడ: రానున్న ఎన్నికలలో వైకాపా దే విజయమని మాజీ పశ్చిమ ఎమ్మెల్యే, నగర వైకాపా అధ్యక్షులు డా. మళ్ళ విజయప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పారిశ్రామిక ప్రాంతం జీవియంసీ 45, 46,47, 48,49 వార్డులలో వార్డు అధ్యక్షుల ఆద్వర్యంలో 8వ వైకాపా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ పతాకాన్ని ఎగుర వేసి, మిఠాయిలను పంపి ణీ చేసారు.

అనంతరం పేదలకు చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ పశ్చిమ ఎమ్మెల్యే, నగర వైకాపా అధ్యక్షులు డా. మళ్ళ విజయప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రతిపక్షనేత, వైకాపా రాష్ట్ర అద్యక్షులు వైయస్‌జగన్ పోరాటం చేస్నున్నారని అన్నారు. రాష్ట్రంలో తేదేపా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జరగని హామీలను ఇచ్చి గద్దెనెక్కి నేటికి 4సం. అయినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రానున్న ఎన్నికలలో వైకాపా కే ప్రజలు పట్టం కడతారని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా అధ్యక్షులు గుండపు నాగేశ్వరరావు, పిలక రామోహన్‌రెడ్డి, జీవీయస్ఎన్ రాజు, పి.వి.సురేష్, కృష్ణ, మాజీ కార్పోరేటర్ కలిదిండి బద్రినాథ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారం వేగవంతం చేయండి

**అర్జీదారులనుండి 110 .. డయల్ యువర్ కలెక్టర్‌కు నాలుగు ఫిర్యాదులు**
**విజయనగరం జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్**



విజయనగరం: జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ బి లత్కర్‌తో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 110 వినతులు, డయల్ యువర్ కలెక్టర్‌లో నాలుగు ఫిర్యాదులను స్వీకరించారు. తాగునీటి సమస్యలు, రహదారి సదుపాయాలు, భూముల దురాక్రమణ, పింఛనులు, ఇళ్ల మంజూరు, ఇళ్లస్థలాల కోసం , సామాజిక సమస్యలు వ్యక్తిగత సమస్యలపై వినతులు అందాయి. ఈ సందర్భంగా ఆయన ఆర్థికేతర వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

విజయనగరం పట్టణం 30వ వార్డు కె.ఎల్.పురం కాలనీలో వీధి లైట్లు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీధిలైట్లు వేయాలని అభ్యుదయం సంఘం అధ్యక్షుడు ముత్తా సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బొగురోతు పాపునాయుడు తదితరులు వినతిపత్రంలో పేర్కొన్నారు. వేపాడ మండలం నీలకంఠరాజపురం గ్రామానికి చెందిన కొత్తనారాయణరావు తన మరుగుదొడ్డి బిల్లును తన ఐడి నంబరును కడవంటి కన్నమ్మ పేరు మీదకు మార్పుచేసి బిల్లు చెల్లించారని తనకు మూడు నెలలు బిల్లు మంజూరు కాలేదని ఫిర్యాదు చేశారు.

స్థానిక ఎల్.ఐ.సి ఏజెంట్ల యూనియన్ నాయకులు బెవర పైడిరాజు, ఎస్. సూరినాయుడు, ఎస్.వి.సూర్యారావు తదితరులు సంవత్సరానికి రూ.20 వేలు కమీషన్ పొందుతున్న ఏజెంట్ల నుండి యాజమాన్యం సంవత్సరానకి రూ.2500 లు వృత్తిపన్ను రికవరి చేస్తున్నారని ఏడాదికి రూ. 2.50 వేలు కమీషన్లు పొంది ఏజెంట్ల నుండి రూ.1250 మాత్రమే వృత్తి పన్ను వసూళ్లు చేయాలని అంతకంటే తక్కువ కమీషను పొందుతున్న ఏజెంట్లను వృత్తి పన్ను నుండి మినహాయించాలని వినతిపత్రం సమర్పించారు. దత్తిరాజేరు మండల కేంద్రానికి చెందిన కంది ఆదినారాయణ మండల కేంద్రంలో ఉన్న అప్పలసాగరం చెరువు దురాక్రమణ చేసి చేపల చెరువు నిర్మిస్తున్నారని చెరువు ఆక్రమణను నివారించాలని ఫిర్యాదు చేశారు. గరివిడి మండలం కె.పాలవలస గ్రామస్తుడు కింతాడ సింహాచలం వ్యవసాయ బోరు మంజూరు చేయాలని దరఖాస్తును జిల్లా కలెక్టరుకు సమర్పించారు. గుర్ల మండలం కొటగండ్రేడు గ్రామం చంపావతి నది నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, ఇసుక అక్రమ రవాణా నిలుపుదల చేయాలని ఎంపిటిసి ముద్దాడ కేశవరావు ఫిర్యాదు చేసారు.

# తక్కువ ధరలకే నాణ్యమైన నిత్యావసరాలు

- జిల్లాలోనే మొట్టమొదటి చంద్రన్న విలేజ్‌మాల్ ప్రారంభం
- రానున్న రెండు మాసాల్లో 500 మాల్స్ ప్రారంభించేందుకు చర్యలు
- మాల్స్‌లో మౌలిక వసతుల కల్పన
- సరుకు పంపిణీకై రిలయన్స్ రిటైల్స్‌తో ప్రభుత్వ ఒప్పందం
- మాల్స్‌ను ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్, విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్






విశాఖపట్నం: జిల్లాలో తొలిసారిగా చంద్రన్న విలేజ్‌మాల్‌ను జివియంసి 39వ వార్డులోని మాధవధారలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.సృజనతో కలసి సోమవారం ప్రారంభించారు. విలేజ్‌మాల్‌లో విక్రయాలకు ఉంచిన సరుకులను పరిశీలించి, బహిరంగ మార్కెట్ కంటే ఏ మేరకు తక్కువ ధరలకు విక్రయిస్తున్నారో పోస్ మిషన్ ద్వారా వాటి ధరలను పరిశీలించారు. రిలయన్స్ రిటైల్ ప్రతినిధి అరుణ్, చంద్రన్న విలేజ్‌మాల్ డీలర్ కాళ్ల మణిప్రసాద్ ఈ విలేజ్‌మాల్‌లో మౌలిక వసతుల కల్పనకు, విక్రయాలకు ఉంచిన సరుకుల వివరాలను ఛైర్‌పర్సన్‌కు, జిల్లా కలెక్టర్‌కు, జాయింట్ కలెక్టర్‌కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరికీ తక్కువ ధరలకే నాణ్యమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ విలేజ్‌మాల్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆమె తెలిపారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని చౌకధర దుకాణాలలో ప్రస్తుతం ఇస్తున్న నిత్యావసర సరుకులతో అదనం మరో 270 సరుకులు బహిరంగ మార్కెట్‌లో కంటే తక్కువ ధరలకే అందజేయాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా చంద్రన్న విలేజ్ మాల్స్‌ను ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రస్తుతం చౌకధర దుకాణాల్లో ఇస్తున్న బియ్యం, కందిపప్పు, చెక్కెరకు అదనంగా ఈ 270 సరుకులు విక్రయిస్తారన్నారు. బహిరంగ మార్కెట్‌తో పోల్చుకుంటే సుమారు రూ.10లు వరకూ తక్కువ ధరలకే సరుకులు ఈ మాల్స్‌లో విక్రయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ అతి తక్కువ ధరలకే నాణ్యమైన వస్తువులు అందజేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభిస్తున్న ఈ చంద్రన్న విలేజ్‌మాల్స్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారులు సువార్తారాణి, నిర్మలాభాయి, రామానుజమ్మ, చిట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.

# 300 కోట్ల మోసం! ద్రవిడ్, సైనా నెహ్వాల్‌కు టోకరా!



బెంగుళూరు: అతిగా ఆశ పడితే ఎంతటి వారికైనా తిప్పలు తప్పవు. అసాధ్యమైన హామీలిచ్చి దాదాపు 800 మంది నుంచి రూ.300 కోట్ల వరకు పెట్టుబడుల పేరుతో రాబట్టిన విక్రం ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ బోర్డు తిప్పేసింది. మోసపోయిన వారిలో మాజీ క్రికెటర్ రాహుల్ ద్రవిడ్, బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్, ప్రకాశ్ పదుకొనె వంటి వారున్నట్టు సమాచారం. పెట్టుబడులపై 40 శాతం వరకు లాభాలు ఆర్జించి పెడతామని నమ్మబలికిన సదరు సంస్థ అందరికీ శఠగోపం పెట్టింది. మోసానికి పాల్పడిన విక్రం ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ చాలా తెలివిగా పేరు మోసిన వ్యక్తులను ఏజెంట్లుగా నియమించుకుంది. వారిలో బెంగుళూరులోని ప్రముఖ క్రీడా పాత్రికేయుడు సుత్రం సురేష్ ఒకరు. ఈయన క్రీడా ప్రముఖుల నుంచి పెట్టుబడలను ఆకర్షించడంలో కీలకంగా పనిచేసినట్టు తెలుస్తోంది.

పలుకుబడి గల ఏజెంట్లతో సినిమా, క్రీడా, రాజకీయ, వ్యాపార రంగాల్లోని ప్రముఖులను ఈ సంస్థ బురిడీ కొట్టించింది.


ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం
సత్యమేవ జయతే



ఢిల్లీ ఎండ్ TB
శిఖరాగ్ర సమావేశం
ప్రారంభించువారు :
నరేంద్ర మోది, ప్రధాన మంత్రి
విజ్ఞాన్ భవన్, న్యూఢిల్లీలో 13 మార్చి, 2018న

దిగువ వారి సమక్షంలో

అశ్వినీ కుమార్ చౌబే
ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి

జగత్ ప్రకాశ్ నడ్డా
ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి

అనుప్రియ పటేల్
ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి

సవరించిన నేషనల్ ట్యుబర్‌క్యులోసిస్ కంట్రోల్ ప్రోగ్రామ్ (RNTCP)
క్రింద కొత్త కార్యక్రమాలు

- 2017లో 55 మిలియన్ బలహీన వర్గాల ప్రజలకు క్షయవ్యాధి లక్షణాల పరీక్ష జరుపబడింది (యాక్టివ్ కేస్ ఫైండింగ్ క్రింద) 80 సంచార క్షయ వ్యాధి నిర్ధారణ వ్యాన్ల ద్వారాతోపాటు.
- చికిత్స అమలును మెరుగుపరిచేందుకు నిర్ధారిత మోతాదు సమ్మేళనంతో ప్రతీరోజూ క్రమబద్ధంగా ఇవ్వడం.
- 1100 కంటే అధికంగా CBNAAT యంత్రాల ద్వారా రోగనిర్ధారణ జరిగిన క్షయ రోగులందరికీ ఔషధ నిరోధకతను పరీక్షించుట.
- బెడా క్విలైన్ మరియు డెలమానిడ్ వంటి కొత్త మందులు ప్రవేశ పెట్టబడినవి.
- క్షయ చికిత్స కాలానికి క్షయ రోగులందరికీ పౌష్టికాహారాన్ని అందించడానికి నెలకు రూ. 500/- ఏర్పాటు చేయడానికి అదనపు నిధులు కేటాయింపు.
- ప్రైవేట్ రంగానికి చెందిన క్షయ రోగులకు కూడా ఉచితంగా మందులు మరియు రోగనిర్ధారణ.

డిజిటల్ కార్యక్రమాలు :
- TB-NIKSHAY కోసం సమగ్ర నిర్వహణ సమాచార వ్యవస్థ.
- ITకి వీలు కల్పించే చికిత్స అనుసరణకు సహాయం – 99 DOTS.
- లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ – నిక్షయ్ ఔషధి.
- DBT మెకానిజం ద్వారా ప్రోత్సాహక చెల్లింపు.

davp 17102/13/0087/1718

DOTS | NATIONAL HEALTH MISSION | స్వచ్ఛ భారత్ — एक कदम स्वच्छता की ओर
YouTube mohfwindia | @MoHFW_INDIA
www.tbcindia.gov.in
https://nikshay.gov.in
www.mohfw.nic.in
www.pmindia.gov.in
www.mygov.in


VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com